ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వార్తలు
శనివారం 12 జూలై 2025 | 5





గౌతమీ నది చెంతన కోతకు గురవుతున్న లంక భూములు

లైంగిక వేధింపులు నిజమే

- జీజీహెచ్ విద్యార్థినులతో ల్యాబ్ టెక్నీషియన్ తరచూ అసభ్య ప్రవర్తన
- బూతులు తిడుతూ భుజాలు, నడుం,తొడలపై చేతులు వేస్తూ వేధింపులు
- బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, పాథాలజీ నాన్‌టీచింగ్ స్టాఫ్ కూడా బాధితులే
- విద్యార్థినులను లైంగికంగా వేధించిన చక్రవర్తిపై విచారణ కమిటీ నివేదిక వెల్లడి
- 55మంది విద్యార్థినులు, 15టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్ ఫిర్యాదులన్నీ నిజమే
- మరో ముగ్గురు సిబ్బంది కూడా విద్యార్థినులను లక్ష్యంగా చేసుకుని వేధింపులు
- లైంగిక వేధింపులపై ఆంధ్రజ్యోతి-ఏబీఎన్‌లో వచ్చిన కథనంపై సీఎం సీరియస్

7

ఆ నలుగురిపై సస్పెన్షన్ వేటు.. అరెస్టు

- వారిపై చట్టపరమైన చర్యలు
- ధైర్యంగా ఫిర్యాదు చేసిన విద్యార్థినులు, స్పందించిన ఆర్ఎంసీ ప్రిన్సిపాల్, ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలకు అభినందనలు 7
- 'రంగరాయ' లైంగిక వేధింపుల ఘటనపై కాకినాడ జిల్లా కలెక్టర్

తొలి పులస వచ్చేసింది!

6

కొత్త కార్డులకు.. ఈకేవైసీ గుదిబండ!

6

- ఇది పూర్తి కాక పెండింగ్‌లోనే కొత్త రేషన్‌కార్డులు
- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పెండింగ్‌లో 23,720 దరఖాస్తులు

గుండెకోత

- గోదావరి నదీపాయలు కోత
- నదీపాతానికి గురవుతున్న లంక భూములు
- ప్రతిపాదనలకే పరిమితమైన ప్రాజెక్టులు
- ఇసుక అక్రమ తవ్వకాలతో గుల్లవుతున్న లంకభూములు
- ఏటిగట్లకు పొంచి ఉన్న వరద ముప్పు



గౌతమీ గోదావరి నదీపాయలో ముమ్మిడివరం మండలం కమిని వద్ద కోతకు గురై కూలేందుకు సిద్ధంగా ఉన్న ఇల్లు

(అమలాపురం-ఆంధ్రజ్యోతి)

గోదావరి నదులు గుండెకోతతో ఘోషిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఆ ఘోష మరింత తీవ్రమైంది. నదీపాయల వెంబడి ఉన్న సారవంతమైన కోట్ల విలువైన లంక భూములు కళ్లముందు నదీగర్భంలో కలిసిపోతున్నాయి. నదీపాయల్లో లభ్యమయ్యే గోదావరి ఇసుకను ఇష్టారాజ్యంగా తవ్వేస్తుండడంతో నదీపాయల వెంబడి ఉన్న పటిష్టమైన లంక భూములు గోదావరిలో కలిసిపోతున్నాయి. వీటిని పరిరక్షించేందుకు ప్రభుత్వాలు కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాయి. భారీప్రాజెక్టులుగా మారడంతో లంక గ్రామాల్లో కోతకు గురవుతున్న భూములను సంరక్షించుకునే ప్రాజెక్టులకు ఆమోదం పడడం లేదు. దీంతో దశాబ్ధాల కాలంనుంచి జిల్లా పరిధిలో నదీపాయల వెంబడి ఉన్న వందలాది ఎకరాల భూములు కోతకు గురవుతున్నాయి. జిల్లాలో గౌతమీ, వశిష్ఠ, వైనతేయ, వృద్ధ గౌతమీ నదీపాయల వెంబడి వందల ఎకరాల లంక భూములు నిత్యం గోదావరి కోతకు గురవుతున్నాయి. ఇసుక తవ్వకాలు జోరుగా సాగుతుండడంతోపాటు లంక భూముల చెంతనే భారీగా తవ్వకాలు చేపట్టడం, ఇష్టారాజ్యంగా విలువైన లంకమట్టిని తరలించుకుపోవడంవల్ల దారుణ పరిస్థితులు నెలకొంటున్నాయి. వరదల సమయంలో ఏటిగట్ల చెంతనే గండ్లు పడే పరిస్థితులకు ఇవే ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి.

గత ప్రభుత్వంలో ఆమోదం కాని పనులు

గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి సీఎం జగన్ ముమ్మిడివరం నియోజకవర్గంలోని నదీతీర ప్రాంత లంక భూములు కోతకు గురికాకుండా తక్షణమే ప్రాజెక్టును చేపట్టి పూర్తిచేస్తానని ఇచ్చిన హామీలు ఆచరణ సాధ్యం కాలేదు. నియోజకవర్గ పరిధిలో 4కిలోమీటర్ల మేర లంక భూముల పరిరక్షణకోసం రూ.230కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టుకు ప్రతిపాదన సిద్ధం చేశారు. పిచ్చింగ్ అండ్ రివిట్‌మెంట్లు, గ్రోయిన్ల నిర్మాణం కోసం అంచనాలు రూపొందించినా వీటికి ఆమోదం పడలేదు. గౌతమీ, వశిష్ఠ, వైనతేయ నదీపాయల వెంబడి వందల ఎకరాల సారవంతమైన భూములు నదీగర్భంలో కలిసిపోతున్నాయి. మామిడికుదురు మండలం అప్పనపల్లి, పెదపట్నంలంక, పెదపట్నం, మానేపల్లి వంటి ప్రాంతాల్లో గ్రోయిన్ల నిర్మాణానికి కోట్ల రూపాయల వ్యయంతో అంచనాలు సిద్ధం చేసినా ఇప్పటికీ ఆమోదం కాలేదు. లంకలగన్నవరంలో కూడా భూములు కోతకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. కొత్తపేట, అయినవిల్లి, ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన మండలాల్లో నదపాయల వెంబడి ఉన్న భూములు భారీగా కోతకు గురవుతున్నాయి. ప్రభుత్వాల వద్ద ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు వీటికోసం ప్రతిపాదనలు సిద్ధంచేసి ప్రభుత్వానికి నివేదించినా వాటికి క్లియరెన్సు ఇవ్వడంలో ప్రభుత్వాల జాప్యం లంక గ్రామాల రైతుల పాలిట శాపంగా మారింది. ఇప్పుడు కొన్ని ప్రాంతాల్లో తీరం వెంబడి భూములు నదీ గర్భంలో కలిసిపోయి ఏటిగట్టును సైతం వరద సమయంలో తాకుతున్న పరిస్థితులు రానున్న ప్రమాదాలకు ముప్పుగా పరిణమిస్తున్నాయని ప్రజల ఆందోళన. ప్రభుత్వం జోక్యం చేసుకుని ఏటిగట్ల చెంతనే కోతకు గురవుతున్న భూముల సంరక్షణకు రివిట్‌మెంట్‌లు చేపట్టే ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని లంక ప్రజలు కోరుతున్నారు.



వానోకాలం!

గతేడాది వద్దంటే వానలు..ఇప్పుడేమో..?

జూలైలో ఈ పది రోజులు పరిశీలిస్తే ఒకటీ రెండు మండలాలు మినహా ఉమ్మడి జిల్లాలో అన్నీ లోటు వర్షపాతం కిందే రెడ్ మార్కులోకి వెళ్లిపోయాయి. సాధారణ వర్షపాతం కంటే తక్కువగానే సూచీలు హెచ్చరిస్తున్నాయి. గడచిన 40 రోజుల వర్షపాతం లెక్కలు పరిశీలిస్తే వర్షాభావం తీవ్రత చాటుతోంది. అనేక మండలాల్లో అసలు చినుకు జాడలేదు. జిల్లాల వారీ గా పరిశీలిస్తే గత నెల జూన్ 1 నుంచి ఈ నెల 10 వరకు కాకినాడ జిల్లా వ్యాప్తంగా సరాసరి వర్షపాతం 147.58 మి.మీ.లకు 160.48 మి.మీ. కురిసింది. తూర్పుగోదావరి జిల్లాలో 178.11 మి.మీలకు 192.28 మి.మీ. నమోదైంది. దీంతో ఈ రెండు జిల్లాలు సాధా రణ వర్షపాతం జాబితాలో కొనసాగుతున్నాయి. కోనసీమ జిల్లాలో 174.33 మి.మీలకు కేవలం 132.24 మి.మీ. కురిసింది. దీంతో జిల్లా లోటు వర్షపాతం జాబితాలో ఉంది. జిల్లాల సరాసరి వర్షపాతం సాధా రణంగా ఉండగా.. మండలాల వారీ పరిశీలిస్తే వర్షాభావ తీవ్రత కొంత ఆందోళనకు గురిచేస్తోంది. అదే సమయంలో కొన్ని మండలాల్లో ఏకంగా అదనపు వర్ష పాతం నమోదవడం విశేషం.

రుతుపవనాలు విస్తరించి చాలా వారాలు అవుతున్నా వీటి ప్రభావం ఈసీజన్‌లో పెద్దగా కనిపించడం లేదు. ఈపాటికే వర్షాలు ఎక్కడికక్కడ భారీగా కురవాల్సి ఉండగా చినుకుల జాడే కనిపించడం లేదు. పేరుకు ఆకాశంలో దట్టమైన మేఘాలు ఆవహించి భారీ కుండపోత వాన ఏక్షణమైనా కురుస్తుందన్నట్టు ఉంటున్నా తీరా గాలులు తప్పించి వాన జాడ ఉండడం లేదు. అటు దట్టమైన మేఘాల వలన వాతావరణం చల్లబడాల్సి ఉన్నా దీనికి భిన్నంగా ఎండలు దంచికొడుతు న్నాయి.ఫలితంగా వర్షపాతం ఆందోళన కలిగిస్తోంది. - (కాకినాడ,ఆంధ్రజ్యోతి)

రుతుపవనాలు విస్తరించినా కానరాని వానలు

- ఉమ్మడి జిల్లాలో వర్షపాతం అరకొరే
- కాకినాడ,తూర్పున సాధారణం
- కోనసీమలో 15 మండలాల్లో లోటు
- గతేడాది జూన్‌లో భారీ వానలు
- ఈ ఏడాది చూస్తే కానరాని జాడ
- ఆందోళనలో రైతాంగం

ఉమ్మడి జిల్లాలో చినుకు జాడ కరువైంది.. రుతు పవనాలు వచ్చేసినా వరుణుడి జాడ కానరావడం లేదు.. దట్టమైన మేఘాలు ఆవరించినా గాలులే తప్ప చుక్క చినుకు రాలడం లేదు.. ఈ పాటికే భారీ వర్షాలతో జిల్లాలో అదనపు వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాలు సాధారణ వర్షపాతంతోనే నెట్టుకొస్తున్నాయి. అటు కోనసీమ జిల్లా లోటు వర్షపాతంతో కలవరపాటుకు గురవుతోంది. గతేడాది ఈ పాటికే వానలు దంచి కొట్టాయి.ఈ సారి జూన్ నుంచి ఈ నెల జూలైలో ఇప్పటివరకు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వర్షాల్లేకపోవడం అన్నదాతలను కలవరపాటుకు గురిచేస్తోంది.

అప్పుడే నయం..

మే నెలలో కాకినాడ జిల్లా అంతా కలిపి 109.77 మి.మీ. వర్షం కురవాల్సి ఉంటే 115.48 మి.మీ. నమో దైంది. జూన్‌నెలలో 96.57 మి.మీలకు 120.75 మి.మీ. నమోదైంది. తూర్పుగోదావరి జిల్లాలో మేలో 78.56 మి.మీ.కు 136.54 కురవగా, జూన్‌లో 107.77 మి.మీకు 145.27 మి.మీ. కురిసింది. కోనసీమ జిల్లాలో మేలో 72.55 మి.మీకు 130.88 మి.మీ. కురవగా, జూన్‌లో 102.37 మి.మీ వర్షపాతానికి 108.25 మి.మీ కురిసింది. 2024లో జూన్ నెలలో కాకినాడ జిల్లాలో 112.8 మి.మీ. వర్షం కురవాల్సి ఉంటే .210.2 మి.మీ కురిసింది.. కోనసీమలో 111.4కి 175.3 మి.మీ నమోదైంది. తూర్పు గోదావరి జిల్లాలో 117.0కి 198.3 కురిసింది. గతేడాది జూలైలో కాకినాడ జిల్లా 198.0 మి.మీ. వర్షం కురవాల్సి ఉంటే 223.8 మి.మీ. కురిసింది. కోనసీమలో 241కి 339.9 మి.మీ, తూర్పుగోదావరి జిల్లాలో 247.1కు 374.7 మి.మీ. కురిసింది. కానీ ఈ ఏడాది జూలైలో మాత్రం మొత్తం లోటు వర్షపాతం కొనసాగుతోంది.

కాకినాడలో లోటు

కాకినాడ జిల్లాలో మొత్తం 21 మండలాలకు 18 మండలాల్లో సాధారణ వర్షపాతమే కొనసాగుతోంది. మూడు మండలాల్లో అవ సరానికి మించిన వాన నమోదైంది. అం దులో గొల్లప్రోలు మం డలం జిల్లాలో అన్నింటికంటే అద నపు వర్షపాతంతో కొనసాగు తోంది.ఇక్కడ గడచిన 40 రోజుల్లో 66.17 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా 106.11 మి.మీ. కురిసింది.కోట నందూరులో 103.07 మి.మీ.లకు 173.97 మి.మీ కురిసింది. తొండంగి మండలంలో 145.28 మి.మీకు 182.06 మి.మీ కురిసింది..అదే ఈ నెల పది రోజుల జిల్లా సరాసరి వర్షపాతం తీసుకుంటే 51.16 మి.మీ. కు రవాల్సి ఉంటే 39.71 మి.మీ కురిసి లోటు కొనసాగుతోంది.

తూర్పున ఇలా...

తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 19 మండలాలకు 14 మండలాల్లో సాధారణ వర్షపాతం ఉండగా ఐదు మండలాల్లో మాత్రం అదనపు వర్షపాతం నమో దైంది.చాగల్లు మండలంలో గడచిన 40 రో జుల్లో 155.61 మి.మీ. వర్షం కురవాల్సి ఉంటే 203.33, దేవరపల్లిలో 162.71కి 225.13, కొవ్వూరులో 166.3కు 213.56, నల్లజర్లలో 151.38కి 215.41, రాజమండ్రి అర్బ న్‌లో 173.64కి 208.69 మి.మీ. వర్షపాతం నమోదైంది.

కోనసీమలో కలవరం..

కోనసీమ జిల్లాలో మొత్తం 22 మండలాలు ఉంటే ఏకంగా 15 మండలాల్లో లోటు వర్షపాతం ఉంది. గడచిన 40 రోజుల్లో అయినవిల్లి మండలంలో 188.5 మి.మీ. వర్షం కురవాల్సి ఉంటే 123.14 మాత్రమే కురిసింది.అల్లవరం 182.85కు 131.51, అమలాపురం 187.65కు 128.54 మి.మీ,అంబాజీపేట 183.81కి 131.12, ఐ.పోలవరం 165.57కు 119.03, కాట్రేనికోన 177.89కి 120.36, మామిడికుదురు 181.27కి 134.3, ముమ్మిడివరం 188.42కి 120.72, పి.గన్నవరం 183.9కి 134.84,పామర్రు 156.26కి 119.78, రామచం ద్రపురం 153.69కి 120.7, రాయవరం 166.61కి 123.9, రాజోలు 191.98కి 139.97, సఖినేటిపల్లి 208.17కు 144.04,ఉప్పలగుప్తం 172.93కు 124.86 మి.మీ. వర్షపాతమే నమోదైంది.కోనసీమలోనే లోటు అధికంగా ఉంది.

ఓడలరేవులో కేంద్రీయ విశ్వవిద్యాలయం

- 7.5 ఎకరాల భూసేకరణకు రూ.3.30 కోట్లు మంజూరు
- ఎంపీ గంటి హరీష్‌మాధుర్

అమలాపురంరూరల్, జూలై 11(ఆంధ్రజ్యోతి): అల్లవరం మండలం ఓడలరేవులో కేంద్రీయ విశ్వవిద్యాలయం నిర్మాణం కోసం 7.5ఎకరాల భూసేకరణకు రూ.3.30 కోట్లు మంజూరుచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల జారీ చేసిందని అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్ తెలిపారు. ఎన్నోఏళ్లుగా కోనసీమవాసులు ఎదురు చూస్తున్న కేంద్రీయ విశ్వవిద్యాలయ కల సాకారం చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు. తీర ప్రాంతంలోని మత్స్యకార కుటుంబాలు, వ్యవసాయ కార్మికులు, ఓఎన్జీసీ తదితర రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలకు స్థానికంగా ఉన్నతమైన సీబీఎస్‌ఇ విద్యను అందించే అవకావం దక్కుతుందన్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి సహకరించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం ఓడలరేవులో కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని త్వరితగతిన ప్రారంభించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ హరీష్‌మాధుర్ తెలిపారు.

పైపులైను లీకేజీ లేకుండా.. తాగునీరందించాలి: కలెక్టర్

అమలాపురం, జూలై 11(ఆంధ్రజ్యోతి): ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ మహేష్‌కుమార్ తాగునీటి సరఫరా, పైపులైన్ల లీకేజీ అంశాలతోపాటు పారిశుధ్య నిర్వహణపై శుక్రవారం సమీక్షించారు. పైపులైను లీకేజీవల్ల కలుషిత నీరు సరఫరా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని కోరారు. సురక్షితమైన తాగునీటిని సరఫరా చేయడం వల్ల ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా అరికట్టవచ్చునన్నారు.

గోదావరికి పెరుగుతున్న వరద

- అపనపల్లిలో వైనతేయ నది పరవళ్లు

మామిడికుదురు, జూలై 11(ఆంధ్రజ్యోతి): ఎగువన కురిసిన భారీ వర్షాలతో గోదావరికి వరద పెరుగుతుండడంతో లంక గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండురోజులుగా నిలకడగా గోదావరి నీటి మట్టం పెరుగుతుండడంతో పల్లపు ప్రాంతాల్లోని తమ వస్తువులను సురక్షిత ప్రాంతాలకు లంక గ్రామాల ప్రజలు తరలించుకుంటున్నారు. మామిడికుదురు మండలం పెదపట్నం, అప్పనపల్లి, పెదపట్నంలంక, బి.దొడ్డవరం గ్రామాల ప్రజలు వరద పెరుగుతుందన్న భయంతో ఆందోళనలో ఉన్నారు. పెదపట్నంలోని మధ్య లంక నుంచి పశుగ్రాసాన్ని పడవలపై సురక్షిత ప్రాంతాలకు తరలించుకునే పనిలో రైతులు ఉన్నారు. భద్రాచలం, ధవళేశ్వరంలో వరద నీటిమట్టం పెరుగుతుండడంతో లంక గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్పనపల్లిలోని స్నానాల ఘట్టంవద్ద వైనతేయ నది పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తోంది.



అప్పనపల్లిలో పరవళ్లు తొక్కుతున్న గోదావరి

ఎస్సీ, బీసీ హాస్టళ్లలో సౌకర్యాలు మెరుగుపరచాలి

- కలెక్టర్ మహేష్‌కుమార్.. వివిధ శాఖల సమీక్ష

అమలాపురం, జూలై 11(ఆంధ్రజ్యోతి): బీసీ, ఎస్సీ సంక్షేమ వసతిగృహాల నిర్వహణ తీరును మరింత మెరుగుపరచాలని కలెక్టర్ మహేష్‌కుమార్ సంక్షేమశాఖ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ఎస్సీ, బీసీ హాస్టళ్ల అధికారులతో సమావేశం నిర్వహించారు. హాస్టల్స్ భవనాలు, గురుకులాల మరమ్మతులు, వసతుల కల్పన వంటి అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ, శానిటరీ కాంప్లెక్సు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్ల ద్వారా 72 మరుగుదొడ్లను నిర్మించనున్నట్టు తెలిపారు. వర్షాకాలం సీజన్‌లో ఏ అంటువ్యాధులు ప్రబలకుండా తాగునీరు అందించడంతోపాటు పరిసరాల పరిశుభ్రతపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, హాస్టల్స్‌లో ఉంటున్న బాలబాలికల ఆరోగ్యపరిస్థితిపై అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. హాస్టళ్లలో ఖాళీలను నింపుతూ పూర్తిస్థాయిలో వాటిని నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఐదు కిలోమీటర్ల పైబడి రోజూ బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులను ఆయా వసతిగృహాల్లో చేర్పించే ఏర్పాట్లు చేయాలన్నారు. వసతిగృహాలకు అనుగుణంగా మ్యాపింగ్ చేస్తూ 31ఎం ప్యానల్ ఆస్పత్రులను ఏర్పాటు చేశామని, అనారోగ్య పరిస్థితుల్లో వెంటనే ఇన్సూరెన్సు కంపెనీ వారిని సంప్రదించి అంబులెన్సుతో సహా వైద్యసేవలను ఉచితంగా పొందవచ్చునని సూచించారు. కాట్రేనికోన, అమలాపురం వసతిగృహాల్లో ఆర్వో ప్లాంట్ల మరమ్మతులను ఆర్‌డబ్ల్యుఎస్ ద్వారా నిర్వహించాలన్నారు. ఎస్సీ సంక్షేమశాఖ అధికారిని జ్యోతిలక్ష్మీదేవి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్,డీఈ సుబ్బరాజు పాల్గొన్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్‌లో కలెక్టర్ మహేష్‌కుమార్ ప్రచార బ్యానర్‌ను ఆవిష్కరించారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న జనాభావల్ల ఏర్పడుతున్న సవాళ్లపై మాట్లాడారు. ప్రజలు జనాభా పెరుగుదలతో ఏర్పడుతున్న ఇబ్బందులపై అవగాహన కల్పించాల్సిందిగా కలెక్టర్ కోరారు. ఐక్యరాజ్య సమితి స్థిరమైన అభివృద్ధి వనరులకు సమాన ప్రాధాన్య హక్కులు, లింగ సమానత్వం ప్రాముఖ్యతను వివరిస్తూ విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్‌వో భరతలక్ష్మి, డీఐఓ సత్యనారాయణ, ఐసీడీఎస్ పీడీ శాంతకుమారిలు పాల్గొన్నారు.

గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట విరుద్ధం

గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, అటువంటి పరీక్షలు చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ మహేష్‌కుమార్ హెచ్చరించారు. లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 అమలుపై జిల్లాస్థాయి మల్టీమెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ సలహా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. గర్భస్థ శిశువును కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని వైద్య ఆరోగ్యశాఖ మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమశాఖ, రెవెన్యూ, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేసి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ, నిషేధిత చట్టం అమలుకు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పీసీపీఎన్‌డీటీ చట్టం అమలుతీరు, స్కానింగ్ కేంద్రాలని రిజిస్ట్రేషన్, రెన్యువల్, డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు, ఎన్జీవోల సమన్వయంతో సంబంధిత అధికారులు విస్తృతంగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించని స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో ఎం.దుర్గారావుదొర, అదనపు డీఎంహెచ్‌వో భరతలక్ష్మి, అదనపు జిల్లా ఎస్పీ ప్రసాద్, డీఐవో సత్యనారాయణ, పీడీ శాంతకుమారి పాల్గొన్నారు.



ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్



కొత్త రేషన్‌కార్డులకు..
ఈకేవైసీ గుదిబండ!

కొత్తరేషన్‌కార్డులకు ఈకేవైసీ పెద్ద గుదిబండగా తయారైంది. సచివాలయంలో కొత్త రేషన్ కార్డుకోసం దరఖాస్తులను స్వీకరించిన తర్వాత ఈకేవైసీ పూర్తి చేస్తేనే విచారణలో అధికారులు ముందుకు వెళ్లగలరు. ఈకేవైసీ దగ్గరే రేషన్‌కార్డుల విచారణ నిలిచిపోతోంది. కొత్తకార్డులతో పాటు మార్పులు, చేర్పులకు కూడా ఇది పెను సవాల్‌గా మారింది.

- ఇది పూర్తి కాకపోవడంతో పెండింగ్‌లోనే కొత్త రేషన్‌కార్డులు
- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పెండింగ్‌లో 23,720 దరఖాస్తులు
- రెండు నెలలుగా విచారణ దశలోనే ఆగిపోయిన వైనం
- కుటుంబంలో ఒకరి ఈకేవైసీ పెండింగ్‌గైనా నిలిచిపోతున్న కార్డులు
- కొత్త రేషన్‌కార్డుల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులు

కలెక్టరేట్(కాకినాడ)-ఆంధ్రజ్యోతి:

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రేషన్‌కార్డులకోసం, మార్పులు, చేర్పులు, విభజనకోసం 1,46,860 దరఖాస్తులను స్వీకరించారు. దీనిలో 1,08,669 దరఖాస్తులకు ఆమోదం తెలిపారు. వీరికి వచ్చేనెలలో కొత్త రేషన్‌కార్డులు(స్మార్ట్ కార్డులు) ప్రభుత్వం అందజేయనుంది. ఈకేవైసీ పెండింగ్ నేపథ్యంలో 23,720 దరఖాస్తులు విచారణలో ఉన్నాయి. రేషన్‌కార్డు విభజన నేపథ్యంలో దరఖాస్తు చేసుకున్న మరో 14,471 దరఖాస్తులు కూడా పరిశీలనలో ఉన్నాయి. దీనివల్ల రేషన్‌కార్డుల మంజూరు క్రతువు ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడంలేదు. దాదాపు రెండునెలలనుంచి కొత్తరేషన్‌కార్డుల కోసం సచివాలయాల్లో కసరత్తు చేస్తున్నారు. దరఖాస్తులు స్వీకరిస్తున్నారుగానీ రేషన్‌కార్డులు ఎప్పుడు ఇస్తారో స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. కొన్ని దరఖాస్తుల విచారణ నెల నుంచి నెలన్నర వరకు పట్టడంతో వాటికి మోక్షం కలగడంలేదు.

ఐదేళ్లు పూర్తిచేసుకుంటే ఆధార్ అప్‌డేట్

చిన్నారులు తీసుకున్న ఆధార్‌ను తమ వయస్సు ఐదేళ్లు పూర్తిచేసుకున్న తర్వాత తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలి. లేనిపక్షంలో ఈకేవైసీ నిలిచిపోతోంది. ఈ నేపథ్యంలో కొన్ని రేషన్‌కార్డుల విచారణ ప్రక్రియ మధ్యలోనే ఆగిపోతోంది. ఒక కుటుంబంలో ఐదుగురు సభ్యులు ఉంటే.. దానిలో నలుగురు ఈకేవైసీ పూర్తి చేసుకున్న తర్వాత ఒక అభ్యర్థికి పూర్తి కాకపోతే ఆ కార్డు విచారణ దశలోనే ఉండిపోతోంది. ఏదైనా ఉద్యోగం, ఉపాధి, చదువు నిమిత్తం కుటుంబంలో ఒక సభ్యుడు ఆయా గ్రామాలకు దూరంగా ఉంటే రేషన్‌కార్డు మంజూరుప్రక్రియ ఆగిపోతోంది.

పరిష్కారం కాని మ్యాపింగ్ సమస్యలు

రేషన్‌కార్డుకు వివాహమై పిల్లలు ఉన్న వారు దరఖాస్తులు చేసుకోవాలంటే భార్యభర్తలు, పిల్లలు ఒకేచోట హౌస్ మ్యాపింగ్ అయి ఉండాలి. గత వైసీపీ ప్రభుత్వంలో వలంటీర్ల ద్వారా కుటుంబాల స్థితిగతులను తెలుసుకోవడానికి హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ చేశారు.ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఇదే ప్రామాణికంగా తీసుకుంది. తల్లిదండ్రులు, వారి పిల్లలు ఒకే కుటుంబం అయినా మ్యాపింగ్‌లో ఒకే చోట లేకపోతే దరఖాస్తుల విచారణ ముందుకు సాగడంలేదు. మ్యాపింగ్ సమస్యతో దరఖాస్తులను నిలిపివేస్తున్నారు.



డిలీట్ ఆప్షన్ లేదు

రేషన్ కార్డులు నమోదు చేసే సమయంలో సాఫ్ట్‌వేర్‌లో డిలీట్ ఆప్షన్ ఉపయోగించడానికి వీలు కావడంలేదు. కార్డులో ఎవరైనా మృతి చెందితేనే డిలీట్ ఆప్షన్ ఉపయోగించే వెసులుబాటు ఉంది. విభజన సమయంలో ఒక కార్డులో ఉన్న సభ్యులను డిలీట్ చేసి వేరొక కార్డు మంజూరు చేయడానికి ఆప్షన్ ఇంకా ఇవ్వలేదు. దీనివల్ల ఒక కార్డులో ఉన్న సభ్యులను డిలీట్ చేసి కొత్త కార్డులో నమోదు చేసే ఆస్కారం లేదని అధికారులు వెల్లడించారు.

ఆదాయపన్ను చెల్లించినా ఇబ్బందులే..

ఒక వ్యక్తి కొంతకాలం వ్యాపారం నిర్వహించి ఆదాయపన్ను చెల్లిస్తున్నారు. తర్వాత కొన్నికారణాలవల్ల వ్యాపారం మూసివేసి ఆదాయపన్ను చెల్లించడం లేదు. అలాంటివారు రేషన్‌కార్డుకు దరఖాస్తు చేస్తే విచారణ సమయంలో నిలిచిపోతోంది. గతంలో చెల్లించిన ఆదాయ పన్ను వివరాలు ఆన్‌లైన్‌లో కనిపిస్తుండడంతో కార్డు మంజూరు కావడం లేదని అధికారులు అంటున్నారు. ఈ నేపథ్యంలో కొత్త వివరాలు నమోదు చేసి రేషన్‌కార్డులు మంజూరు చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ఇకపైన స్మార్ట్ రేషన్‌కార్డులు

ఇకనుంచి స్మార్ట్ రేషన్‌కార్డులు రానున్నాయి. ఇవి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారవుతున్నాయి. వచ్చేనెలలో వీటిని పంపిణీ చేయడానికి సర్వం సిద్ధం చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం కార్డులకు పార్టీ రంగులు పులిమేసి ఒకవైపు జగన్,మరోవైపు వైఎస్ఆర్ బొమ్మలను ముద్రించింది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం నేతల బొమ్మలు లేకుండా కొత్త స్మార్ట్‌కార్డులను రూపొందిస్తోంది. కొత్తగా మంజూరు చేసే కార్డులన్నీకూడా స్మార్ట్‌కార్డులుగానే ఉంటాయి. బ్యాంకు ఏటీఎం కార్డు తరహాలో క్యూఆర్ కోడ్‌తో ఈస్మార్ట్ రేషన్‌కార్డును రూపొందిస్తున్నారు. దీనికోసం పౌరసరఫరాలశాఖ కసరత్తు చేస్తోంది. స్మార్ట్‌రేషన్‌కార్డుపై ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నం, మరోవైపు కార్డుదారు ఫొటో ఉంటాయి. రేషన్‌కార్డు నెంబరు, షాపు వివరాలు ఉంటాయి. కార్డు వెనుక భాగంలో కార్డుదారుని కుటుంబీకుల వివరాలు ఉంటాయి.

విచారణ వేగవంతం చేయాలని ఆదేశించాం: రుద్రరాజు సత్యనారాయణరాజు, డీఎస్‌వో, కాకినాడ జిల్లా

రేషన్‌కార్డుల విచారణ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించాం. కాకినాడజిల్లాతోపాటు మిగిలినచోట్ల అన్ని సచివాలయాల్లో ప్రతిరోజూ రేషన్‌కార్డుల విచారణ జరుగుతోంది. విచారణ పూర్తయిన వాటిని ఎప్పటికప్పుడు మంజూరు చేస్తున్నారు. ఈకేవైసీపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాం. రేషన్‌కార్డులో కొంతమంది సభ్యులు స్థానికంగా అందుబాటులో లేకపోవడంవల్ల కొంతవరకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఆమోదం లభించిన కార్డు లకు వచ్చేనెలలో స్మార్ట్ రేషన్‌కార్డులు అందజేసే అవకాశం ఉంది.

జిల్లాలవారీగా పరిశీలిస్తే ఇలా..

కాకినాడ జిల్లాలో..

కాకినాడ జిల్లాలో రేషన్‌కార్డుల మార్పులు, చేర్పులు, విభజనకోసం 60,317మంది దరఖాస్తు చేసుకోగా ఇప్పటికి 40,659మంది దరఖాస్తులు ఆమోదం లభించింది. 16,170 దరఖాస్తులు విచారణలో వివిధ స్థాయిలో ఉన్నాయి. దీనిలో ప్రత్యేకించి కొత్తకార్డుల కోసం 4,968 దరఖాస్తుచేసుకోగా 2,945 రేషన్‌కార్డులకు ఆమోదం లభించింది. 2,023 దరఖాస్తులు విచారణలో ఉన్నాయి. కార్డుల విభజనకోసం 6015 దరఖాస్తులు రాగా 4,131 ఆమోదం లభించింది. 2012 దరఖాస్తులను అధికారులు విచారణ చేస్తున్నారు.

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో..

కోనసీమ జిల్లాలో రేషన్‌కార్డుల మార్పులు, చేర్పులు, విభజన కోసం 43,224 దరఖాస్తులు రాగా 34,200 ఆమోదం లభించింది. 9,024 దరఖాస్తులు విచారణలో ఉన్నాయి. దీనిలో కొత్తకార్డులతోపాటు విభజన సమస్యలు ఉన్న కార్డులున్నాయి.

తూర్పుగోదావరి జిల్లాలో..

తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 43,319 దరఖాస్తులు రాగా దీనిలో 33,800 ఆమోదం లభించింది. 9,519 విచారణలో ఉన్నాయి. దీనిలో కొత్తకార్డులతోపాటు చేర్పులు, మార్పులు, విభజన సమస్యలు ఉన్నాయి.

తొలి పులస వచ్చేసింది

- యానాంలో పులస రూ.18వేలు

యానాం, జూలై 11(ఆంధ్రజ్యోతి): గోదారికి కొత్తనీరు వచ్చింది.. ఇలా వచ్చిందో లేదో.. తొలి పులస కూడా వచ్చేసింది.. ధర కూడా భారీగానే ఉందండోయ్.. రూ.18వేలు పలికింది.. గోదావరి పులసా.. మజాకానా మరి..!

మాంసహార ప్రియులకు అత్యంత ఇష్టంగా తినే పులసల సీజన్ మొదలైంది. యానాం గౌతమీ గోదావరికిఎర్రనీరు పోటెత్తిన సమయంలో పులసలు లభ్యమవుతాయి. శుక్రవారం యానాం మార్కెట్‌కు తొలి పులస వచ్చేసింది. కేంద్రపాలిత ప్రాంతమైన యానాంలో వేటకు వెళ్లిన మత్స్యకారులకు కిలోన్నర పులస మత్స్యకారులకు చిక్కింది. దీన్ని యానాం మార్కెట్‌లో పోనమండ భద్రం, రత్నం దంపతులు రూ.15వేలకు పాడి దక్కించుకుని దాన్ని రూ.18వేలకు విక్రయించారు. గోదావరికి వరద నీరు రావడంతో తొలి పులస దొరికింది. రానున్న వరదకు మరిన్ని పులసలు మత్స్యకారులకు దొరికే అవకాశం ఉంది.



యానాం మార్కెట్‌లో పులసతో మత్స్యకార మహిళ రత్నం

కొవ్వూరు నియోజకవర్గంలో పరిణామాలపై విచారణ

- రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని పవన్ ఆదేశం

కొవ్వూరు, జూలై 11(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలో నెలకొన్న పరిణామాలపై విచారించి నివేదిక ఇవ్వాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.శివశంకర్‌ను జనసేనాని పవన్‌కల్యాణ్ ఆదేశించినట్టు సమాచారం. కొవ్వూరు నియోజకవర్గంలో నామినేటెడ్ పదవుల్లో జనసేన పార్టీకి ప్రాధాన్యమివ్వడం లేదని ఆ పార్టీ నాయకుడు టీవీ రామారావు ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేపట్టిన విషయం తెలిసిందే. దీంతో పార్టీ అధిష్టానం కూటమి స్ఫూర్తికి విఘాతం కలిగించేలా చర్యలున్నాయంటూ నియోజకవర్గ ఇన్‌చార్జి పదవి నుంచి టీవీఆర్‌ను తప్పిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ మేరకు జనసేన కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియా వేదికగా శుక్రవారం ఆందోళన చేపట్టడంతో పార్టీ అధిష్టానం స్పందించింది. కొవ్వూరులో ఉన్న పరిస్థితులను తెలుసుకుని, అన్నివర్గాలతో మాట్లాడి రెండువారాల్లో నివేదికివ్వాలని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.శివశంకర్‌ను ఆదేశించింది.

మళ్లీ పెరుగుతున్న గోదావరి

దేవీపట్నం, జూలై 11(ఆంధ్రజ్యోతి): గోదావరి మళ్లీ పెరుగుతోంది. దేవీపట్నం మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతాలైన కొండమొదలు, నడిపూడి, తెలిపేరు, మంటూరు,కచ్చులూరు,మూలపాడు, అగ్రహారం, దేవీపట్నం,తొయ్యేరు, పూడిపల్లి గ్రామాల్లో గోదావరి మళ్లీ పోటెత్తింది. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు గోదావరి వరద నీరు చేరి పలు గ్రామాలను ముంచింది. రెండురోజులక్రితం గోదావరినీరు తగ్గుముఖం పట్టింది. శుక్రవారం ఉదయం నుంచి మళ్లీ గోదావరి పరివాహక ముంపు ప్రాంతాలైన కొండమొదలు నుంచి పోశమ్మగండి వరకు గ్రామాల్లోకి వరద నీరు చేరింది. దీంతో దేవీపట్నం మండలంలో వేగంగా గోదావరి వరద పెరుగుతోంది. గండిపోశమ్మ తల్లి అమ్మవారి ఆలయంతోపాటు రోడ్లు మునిగిపోయాయి. అమ్మవారి ఆలయంవద్ద దుకాణాల్లోకి నీరు ప్రవేశించడంతో సామగ్రిని సురక్షిత ప్రాంతాలకు తరలించుకుంటున్నారు.



దేవీపట్నం మండలం పోశమ్మగండి గ్రామంలో చేరిన వరదనీరు



అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం ఇచ్చిన దాతలకు స్వామివారి చిత్రపటం ఇస్తున్న ఈవో

వాడపల్లి వెంకన్న సన్నిధిలో 'జబర్దస్త్' వర్ష



స్వామివారిని దర్శించుకుంటున్న వర్ష

ఆత్రేయపురం, జూలై 11(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రానికి శుక్రవారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. 'జబర్దస్త్' ఫేమ్ వర్ష కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.5.07లక్షలు లభించినట్టు ఉప కమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి రావులపాలేనికి చెందిన కంకటాల సూర్యనారాయణ-భారతి దంపతులు రూ.లక్ష విరాళం ఇచ్చారు. దాతలకు ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటం అందజేశారు.

పార్కింగ్ సమస్యను పరిష్కరించండి

శనివారం అరటి ఆకులో అన్నప్రసాదం అందించండి

'డయల్ యువర్ ఈవో'లో భక్తుల అభిప్రాయాలు



ఫోనులో భక్తుల సమస్యలు వింటున్న ఈవో సూర్యచక్రధరరావు

ఆత్రేయపురం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఈవో నల్లం సూర్యచక్రధరరావు శుక్రవారం 'డయల్ యువర్ ఈవో' నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 32 నుంచి 40 మంది భక్తులు 08855-271888 నెంబరుకు ఫోను చేశారు. పార్కింగ్ ప్రదేశంలో ఎదురవుతున్న ఇబ్బందులను ప్రస్తావించారు. ప్రతి శనివారం అరటి ఆకులో భోజనం పెట్టాలని ఓ భక్తురాలు కోరింది. అనంతరం ఈవో మాట్లాడుతూ... పార్కింగ్ ప్రదేశంలో కొంత స్థలాన్ని సేకరించి మెరక పనులు చేపడుతున్నామన్నారు. ప్రతి శనివారం సుమారు 25వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరిస్తున్నారన్నారు. వకుళ మాత అన్నదాన భవన నిర్మాణం త్వరలోనే పూర్తి చేస్తామని, ఒకేసారి 3500 మంది టేబుల్స్‌పై కూర్చుని తినేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతి భక్తుడికి అరటి ఆకులో స్వామివారి ప్రసాదం అందిస్తామన్నారు. భద్రతా సిబ్బందిని పెంచుతామన్నారు. డయల్ యువర్ ఈవో కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం కొనసాగిస్తామని చెప్పారు.

'పాడా'కు రూ.3కోట్ల నిధులు

ఉత్తర్వులు జారీ చేసిన ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్

పిఠాపురం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీకి రూ.3 కోట్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కలెక్టర్ పంపిన నివేదిక ఆధారంగా ఈ నిధులు మంజూరయ్యాయి. సిబ్బంది జీతభత్యాలు, పరిపాలనాపరమైన వ్యయం, మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిధులను వినియోగించాలని ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్ జారీ చేసిన జీవో నెం.122లో ఆదేశించారు.

నాయీబ్రాహ్మణుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ రుద్రకోటి సదాశివం



కాకినాడలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సదాశివం

కాకినాడ సిటీ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నాయీబ్రాహ్మణుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని నాయీబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ రుద్రకోటి సదాశివం పేర్కొన్నారు. కాకినాడలోని అర్ అండ్‌బీ అతిథిగృహంలో ధన్వంతరి నాయీబ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు సుందరపల్లి గోపాలకృష్ణ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సదాశివం మాట్లాడుతూ దేవాలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు రూ.25 వేలు కనీస వేతనం అమలు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జీవో నెం.130 జారీ చేశారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయాల పాలక మండళ్లలో నాయీబ్రాహ్మణులకు సభ్యునిగా అవకాశం కల్పిస్తామని సీఎం చెప్పారన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలు అందజేస్తామని, బీసీ రక్షణ చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ఆదరణ పథకం ద్వారా చేతివృత్తులు, కులవృత్తుల వారిని ఆదుకోవడానికి బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్లు కేటాయించారన్నారు. సమావేశంలో నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు లంకా రత్నారావు, సూరవరపు నాగరాజు, యానాపు ఏసు, కోరుప్రోలు నూకరాజు, వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షుడు ర్యాలి సత్యనారాయణ, సిటీ అధ్యక్షుడు వేపాడ శ్రీను, రూరల్ అధ్యక్షుడు కోట ఉమా అచ్యుత రమణ, కింతాడ సత్తిబాబు, కొమ్మల తాతారావు, మల్లువలస విష్ణుచక్రం, మెల్లిపాక నాగ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లోకాయుక్త జోక్యం

రూ.3.66 కోట్ల లైబ్రరీ సెస్ బకాయిలకు మోక్షం

కాకినాడ సిటీ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): లోకాయుక్త జోక్యంతో దశాబ్దకాలంగా పెండింగులో ఉన్న రూ.3.66 కోట్ల లైబ్రరీ సెస్ బకాయిలు వసూలయ్యాయి. కాకినాడ జిల్లాకు చెందిన కె.సాంబశివరావు చేసిన ఫిర్యాదు (32 04/2017/బి1) మేరకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని వివిధ స్థానిక సంస్థల నుంచి ఈ బకాయిలను గ్రంథాలయ సంస్థ తిరిగి పొందడంలో ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త కీలక పాత్ర పోషించింది. 2007-08 నుంచి 2016-17 మధ్య కాకినాడ, రాజమహేంద్రవరం కార్పొరేషన్లు, తుని, పిఠాపురం, రామచంద్రపురం మున్సిపాలిటీలతో పాటు అన్ని గ్రామ పంచాయతీలు సేకరించిన లైబ్రరీ సెస్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించడంలో విఫలమయ్యాయని సాంబశివరావు ఫిర్యాదు చేశారు.

దీనిపై లోకాయుక్త జారీ చేసిన ఆదేశాలకు స్పందిస్తూ కలెక్టర్ విచారణ చేపట్టి బకాయిలు ఉన్నమాట వాస్తవమేనని అంగీకరిస్తూ నివేదిక సమర్పించారు. లోకాయుక్త నిరంతర జోక్యం, పర్యవేక్షణ కారణంగా సదరు కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, పంచాయతీలు, స్థానిక సంస్థలు తాము బకాయిపడ్డ రూ.366.88 లక్షలు చెల్లించాయి.


సంస్థాగతంగా ఏర్పడిన అవకతవకలను నివారించడం, స్థానిక సంస్థల మధ్య జవాబుదారీతనాన్ని పెంపొందించడం. లైబ్రరీ సెస్ వంటి చట్టపరమైన బాధ్యతలను నెరవేర్చడంలో లోకాయుక్త తన పాత్రను సమర్థవంతంగా పోషిస్తోందని, ప్రజలకు సేవలు అందించడంలో పారదర్శకత, సమస్యలను పరిష్కరించడానికి నిబద్ధతతో పనిచేస్తోందని లోకాయుక్త రిజిస్ట్రార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నర్సరీలను సందర్శించిన కర్ణాటక మంత్రి మల్లికార్జున్

కడియం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం బుర్రిలంకలోని ఏకేఎస్‌వీ నర్సరీని కర్ణాటక రాష్ట్ర మైనింగ్, జియాలజీ, ఉద్యాన శాఖల మంత్రి ఎస్ఎస్ మల్లికార్జున్ శుక్రవారం సందర్శించారు. ఆయనకు నర్సరీ అధినేత రత్నం అయ్యప్ప మొక్క అందించి స్వాగతం పలికారు. కొన్ని రకాల ఫల, పుష్ప, ఆర్నమెంటల్, ఇండోర్, ఔట్‌డోర్, ఔషధ మొక్కల గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన కడియపులంకలోని గౌతమి, కోదండరామ, సత్యనారాయణ, శివాంజనేయ నర్సరీలను సందర్శించారు. దేశంలో కడియం హార్టికల్చర్ హబ్‌గా ఉందని కితాబిచ్చారు.



బుర్రిలంకలోని ఏకేఎస్‌వీ నర్సరీని తిలకిస్తున్న మంత్రి మల్లికార్జున్



భక్తులకు అనుగ్రహభాషణ చేస్తున్న స్వామీజీ

విజయానంద తీర్థ స్వామీజీ చాతుర్మాస్య దీక్ష

పిఠాపురం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): హిందూ ధర్మంలో అత్యంత పవిత్రంగా భావించే చాతుర్మాస్య వ్రత దీక్షా మహోత్సవానికి కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం అగ్రహారంలో కొలువైయున్న అనఘా దత్త క్షేత్రం వేదికైంది. మైసూరు దత్త పీఠం ఉత్తరాధికారి దత్త విజయానంద తీర్థ స్వామీజీ ప్రత్యేక పూజల అనంతరం చాతుర్మాస్య వ్రత దీక్ష చేపట్టారు. దీనిని సెప్టెంబరు 7వ తేదీ వరకు కొనసాగించనున్నారు. గురుపరంపర పూజ, చైతన్యార్చన, వ్యాస పూజ, గణపతి సచ్చిదానంద పాదుకా పూజ జరిగాయి. నవకోటి దత్తయాగ మహాసంకల్పంలో భాగంగా అష్టమ కోటి దత్త యాగానికి అంకుర్పారణ చేశారు. సాయంత్రం గురుగీతా పారాయణ జరిగింది. యజుర్వేద ఘన పారాయణను ప్రారంభించారు. ఇది ఆగస్టు 3వ తేదీ వరకు కొనసాగుతుంది. సాయంత్రం జైమిని భారతం చాతుర్మాస్య ప్రవచనాలను ప్రారంభించారు. చాతుర్మాస్య దీక్ష చేపట్టిన దత్త విజయానంద తీర్థ స్వామీజీని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో పాటు పలువురు ప్రముఖులు కలిశారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు.

లైంగిక వేధింపులు నిజమే..

- జీజీహెచ్ విద్యార్థినులతో ల్యాబ్ టెక్నీషియన్ తరచూ అసభ్య ప్రవర్తనే
- విద్యార్థినులను లైంగికంగా వేధించిన చక్రవర్తిపై విచారణ కమిటీ నివేదిక వెల్లడి
- 55 మంది విద్యార్థినులు, 15 టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఫిర్యాదులన్నీ నిజమే
- మరో ముగ్గురు సిబ్బంది కూడా విద్యార్థినులను లక్ష్యంగా చేసుకుని వేధింపులు

(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

"ఏయ్..ఒక్కడినే వెళ్తున్నా...కారులో వస్తావా...ఏంటీ సరిగ్గా డ్యూటీ చేయడం లేదు.. ఆరోజు ఏకాంతంగా కలుద్దామా...ఈ మధ్య బాడీ వెయిట్ పెరిగిపోతోంది..రూంలోకి వెళ్దామా..అన్నీ చూసుకుంటా.." అంటూ భుజాల మీద చేతులు వేయడం..అక్కడి నుంచి నడుంపైన.. తొడలను తాకడం..ఎవరైనా పేషెంట్లు చూసి మందలిస్తే వారిపైనా అరవడం...ఇలా ఒకటేంటి రకరకాల వెకిలి చేష్టలతో లైంగిక వేధింపులకు పాల్పడడం జీజీహెచ్‌లో బయోకెమిస్ట్రీ ల్యాబ్ అసిస్టెంట్ వి.కళ్యాణ్ చక్రవర్తి పరిపాటిగా మారింది. ఒకటికాదు రెండుకాదు అనేకసార్లు ఇతడి ప్రవర్తన గతి తప్పి వ్యవహరిస్తూనే ఉంది. పలుసార్లు విద్యార్థినులు సంబంధిత విభాగం హెచ్‌వోడీ దృష్టికి చక్రవర్తి కీచకపర్వాన్ని తీసుకెళ్లినా చక్ర వర్తి తన తీరు మార్చుకోలేదని విచారణ కమిటీ స్పష్టంచేసింది. జీజీహెచ్‌లో విద్యార్థినులను లైంగికంగా వేధించిన ఘటనపై విచారణ చేపట్టిన అంతర్గత కమిటీ తన నివేదికను రంగరాయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, అడిషనల్ డైరెక్టర్‌కు శుక్రవారం అందజేసింది. తమ విచారణలో తేలిన అనేక విషయాలను నివేదికలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ప్రిసైడింగ్ ఆఫీసర్ కూలంకషంగా వివరించారు. జీజీహెచ్‌లో డీఎంఎల్‌టీ, బీఎస్సీ, ఎంఎల్‌టీ, వొకేషనల్ ఎంఎల్‌టీ విద్యార్థినులు మొత్తం 55మంది నుంచి లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు తీసుకున్నామని తెలిపింది. ఇవికాక బయోకెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, పాథాలజీ విభాగాలకు చెందిన టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ 15 మంది సైతం చక్రవర్తి లైంగిక వేధింపులను పూసగుచ్చినట్టు వివరించారని నివేదికలో ప్రస్తావించింది. ఎన్నో రోజులుగా ల్యాబ్ అసిస్టెంట్ ఎందరో విద్యార్థులను వేధించినట్టు తేల్చింది. కానీ బాధితులు భయంతో ముందుకు రాలేదని పేర్కొంది. దీన్ని అలుసుగా తీసుకుని



నిందితుడు కళ్యాణ్ చక్రవర్తి

చక్రవర్తి మరింత రెచ్చిపోయినట్టు వివరించింది. అనేకసార్లు విద్యార్థులను లైంగికంగా వేధించినట్లు తమ విచారణలో తేలినట్టు తెలిపింది. చక్రవర్తి అసభ్య ప్రవర్తన గురించి తమకు కూడా తెలుసని బయోకెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, పాథాలజీ విభాగాల సిబ్బంది కమిటీ ఎదుట వివరి ంచారని స్పష్టం చేసింది. అలాగే బయోకెమిస్ట్రీ హెచ్‌వోడీ, కొందరు అనేకసార్లు చక్రవర్తిని హె చ్చరించారని, అయినా సదరు ఖాతరు చేయ లేదని కమిటీ తేల్చిచెప్పింది. జీజీహెచ్ ఓపీ విభాగంలోని శాంపిల్ కలెక్షన్ సెంటర్‌లో తరచూ అసభ్యంగా ప్రవర్తిస్తోన్న చక్రవర్తికితోడు మైక్రో బయోలజీ ల్యాబ్ టెక్నీషియన్ జిమ్మీరాజు (ఇతడు కోనసీమ జిల్లా మండపేట నియోజకవ ర్గంలోని ఓ వైసీపీ సర్పంచ్‌కు దగ్గరి బంధువు. సదరు సర్పంచ్ గతంలో ఉమ్మడి జిల్లా రెవెన్యూ అసోసియేషన్‌లో కీలక నాయకుడిగా సైతం వెలిగారు). బయోకెమిస్ట్రీ ల్యాబ్ టెక్నీషియన్ గో పాలకృష్ణ ఇద్దరు మద్యం తాగి డ్యూటీకి వచ్చే వారని నివేదికలో కమిటీ వివరించింది. మద్యం తాగి విద్యార్థులపై అరుస్తూ వారిని వేధించే వారని తెలిపింది. అలాగే పాథాలజీ ల్యాబ్ అసి స్టెంట్ ప్రసాద్ అయితే విద్యార్థినులను లక్ష్యంగా చేసుకుని బూతులు తిట్టేవాడడని వివరించింది.

ఇదిలాఉంటే ఈ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలని రంగరాయ కాలేజీ ప్రిన్సిపాల్ కాకినాడ ఏఎస్పీకి శుక్రవారం లేఖ రాశారు. ఈనెల 9న రాత్రి 10.12గంటలకు విద్యార్థినుల నుంచి మెయిల్‌లో ఫిర్యాదు అందిందని, దీని ఆధారంగా విచారణ చేపట్టామని అందులో పేర్కొన్నారు. అందులో చక్రవర్తి అసభ్యకరంగా విద్యార్థినులతో వ్యవహరించాడని.. డర్టీ, వల్గర్, రబ్బిష్ భాష వాడి విద్యార్థినులు, పేషెంట్లను వేధించాడని పేర్కొన్నారు. బాడీ షేమింగ్ చేయడంతోపాటు ఏకాంతంగా విద్యార్థులను తన గదికి రమ్మని కోరినట్లు తేలిందని వివరించారు. అతడికి తోడు మరో ముగ్గురు ల్యాబ్ సిబ్బంది సైతం విద్యార్థినులను వేధించిన నేపథ్యంలో వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు.

సీఎం సీరియస్...

జీజీహెచ్ విద్యార్థినులపై లైగింక వేధింపుల వ్యవహారం ఆంధ్రజ్యోతి- ఏబీఎన్‌లో కూలంకుషంగా రావడం తీవ్ర కలకలం రేపింది. దీనిపై సీఎం చంద్రబాబు తక్షణం స్పందించారు. కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్‌తో మాట్లా డారు. తక్షణం నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. దీంతో ఆగమేఘాలపై పోలీసులు నిందితులపై కేసులు నమోదు చేశారు. అటు ఉద్యోగాల నుంచీ సస్పెండ్ చేశారు. ఘటన వెనక ఏం జరిగింది? విద్యార్థినులను నిందితులు ఏవిధంగా లైంగికంగా వేధించారనేదానిపై కలెక్టర్, ఎస్పీ శుక్రవారం మధ్యాహ్నం మీడియా సమావేశం ఏర్పాటు చేసి నిందితులపై తీసుకున్న చర్యలను ప్రకటించారు.

ఆ నలుగురి అరెస్ట్!

- వారిపై చట్టపరమైన చర్యలు
- ధైర్యంగా ఫిర్యాదు చేసిన విద్యార్థినులు, స్పందించిన ఆర్ఎంసీ ప్రిన్సిపాల్, ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలకు అభినందనలు
- 'రంగరాయ' లైంగిక వేధింపుల ఘటనపై వివరాలు వెల్లడించిన కాకినాడ కలెక్టర్
- ఫిర్యాదు నమోదైన వెంటనే నిందితులను అరెస్టు చేశాం : కాకినాడ ఎస్పీ



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీ

(కాకినాడ - ఆంధ్రజ్యోతి)

రంగరాయ వైద్యకళాశాలలోని పారామెడికల్ విద్యార్థినులను లైంగికంగా వేధించడమే కాకుండా అసభ్యకరంగా, అనుచితంగా మెసేజ్‌లు పెడుతూ వేధిస్తున్న నిందితులు ల్యాబ్ అటెండెంట్ వాడ్రేవు కల్యాణ్ చక్రవర్తి, మైక్రోబయాలజీ ల్యాబ్ టెక్నీషియన్ బి.జిమ్మిరాజు, బయోకెమిస్ట్రీ ల్యాబ్ టెక్నీషియన్ ఎస్.గోపాలకృష్ణ, పేథాలజీ విభాగ ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్‌లపై విచారణ జరిపి వారిని విధుల నుంచి సస్పెండ్ చేయడంతోపాటు అరెస్టు చేసినట్టు కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ వెల్లడించారు. కాకినాడ రంగరాయలో పారా మెడికల్ విద్యార్థినులను లైంగికంగా వేధిస్తున్న ఘటనపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఇలాంటి ఘటనలు విద్యాసంస్థలు, మహిళలు పనిచేసే ప్రదేశాల్లో పునరావృతం కాకుండా చేపట్టిన చర్యలను వివరించారు.

విద్యార్థినుల ఆరోపణలు నిజమే

రంగరాయ వైద్యకళాశాలలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వి.కల్యాణ్‌చక్రవర్తి తమ పట్ల అసభ్యంగా ప్రవరిస్తూ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని కళాశాలలో బీఎస్సీ-మెడికల్ లేబొరేటరీ టెక్నాలజీ కోర్సు చదువుతున్న 50 మంది విద్యార్థులు ఈనెల 9వతేదీన ఈ మెయిల్ ద్వారా కళాశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారని కలెక్టర్ తెలిపారు. దీనిపై ఆర్ఎంసీ ప్రిన్సిపాల్ వెంటనే స్పందించి ఈ ఫిర్యాదును కళాశాలలోని లైంగిక వేధింపుల నిరోధానికి కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ విచారణకు అప్పగించారని..ఈ కమిటీ ఈనెల 9, 10 తేదీల్లో బీఎస్సీ-ఎంఎల్‌టీ కోర్సు చదువుతున్న 50మంది విద్యార్థినులు, నిందిత ఉద్యోగులను విచారించి అందరి వాంగ్మూలాలు, సాక్ష్యాలను నమోదు చేసిందన్నారు. ఈ విచారణలో 50 మంది విద్యార్థినులు నిందితుడు వాడ్రేవు కల్యాణ్ చక్రవర్తితోపాటు మరో ముగ్గురు ల్యాబ్ టెక్నీషియన్లు, ఎస్.గోపాల్‌కృష్ణ, బి.జిమ్మిరాజు, జీవీఎస్ ప్రసాదరావులు కూడా తమపై లైంగిక వేధింపులు, అనుచిత ప్రవర్తనకు పాల్పడినట్టు తెలిపారన్నారు. కమిటీ విచారణలో ఈ నలుగురిపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా నిజమని తేలిందని, ఈ మేరకు నలుగురి నిందితులను రంగరాయ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ సస్పెండ్ చేసి వారిపై స్థానిక కాకినాడ వన్‌టౌన్, టూటౌన్ పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేయగా శుక్రవారం వారందరినీ అరెస్టు చేశారని కలెక్టర్ వివరించారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఘటనలో తమపై జరుగుతున్న లైంగిక వేధింపులపై ధైర్యంగా ముందుకొచ్చి ఫిర్యాదు చేసిన విద్యార్థినులను, ఫిర్యాదుపై తక్షణ విచారణ నిర్వహించి, వారిలో వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని నింపిన ఆర్ఎంసీ ప్రిన్సిపాల్, ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలను కలెక్టర్ అభినందించారు.

శక్తి యాప్‌ను సద్వినియోగం చేసుకోండి : కాకినాడ ఎస్పీ

కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ విలేకరులతో మాట్లాడారు. ఆర్ఎంసీ ఘటనలో పోలీస్ స్టేషన్లలో శుక్రవారం ఉదయం ఫిర్యాదు నమోదు కాగా నేరారోపితులు నలుగురినీ మధ్యాహ్నం రెండున్నర గంటలలోపు అరెస్టు చేశామన్నారు. సంబంధిత సెక్షన్ల ప్రకారం అరెస్టు చేశామని వెల్లడించారు. బాలికలు, మహిళల రక్షణకు చేపట్టిన చర్యల్లో భాగంగా పోలీసుశాఖ శక్తియాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని.. విద్యార్థినులు, వర్కింగ్ ఉమెన్ తమపట్ల జరిగే అకృత్యాల నుంచి రక్షణ పొందేందుకు ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో రంగరాయ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.విష్ణువర్ధన్, జీజీహెచ్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ పి.శ్రీనివాసన్, ఆర్ఎంసీ పారామెడికల్ కోర్సుల కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్ ఉన్నారు.

ధరాభారం!

- బహిరంగ మార్కెట్లో మండుతున్న కూరగాయల ధరలు
- లోకల్ పంట లేకపోవడంతో భారీగా పెరుగుదల
- మరింత పెరిగే అవకాశం ఉందంటున్న వ్యాపారులు



రాజమహేంద్రవరం అర్బన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): డిమాండ్‌కు అనుగుణంగా మార్కెట్లో లభ్యత లేకపోవడంతో బహిరంగ మార్కెట్లలో కూరగాయల ధరలు మండిపోతున్నాయి. దాదాపు కూరగాయలన్నింటినీ ఇతర జిల్లాలు, ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి రావడంతో మార్కెట్ దళారీలు, రవాణా చార్జీలు, వ్యాపారుల లాభం కలగలసి సామాన్యుడి ఆర్థిక వెన్ను విరుస్తున్నాయి. లోకల్‌గా రైతులు పండించే కూరగాయల సీజన్ ముగియడం, వర్షాలు, వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా దిగుబడులు లేకపోవడం పరిస్థితిని దిగజార్చుతున్నాయి. ఫలితంగా వంటల్లో ప్రధానమైనవి గా పరిగణించే టమోటా, పచ్చిమిర్చి, వంకాయలు, బీరకాయలు వంటి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. బహిరంగ మార్కెట్లలో టమోటా కిలో రూ.60కు చేరుకోగా, పచ్చిమిర్చి మరింత ఘాటెక్కి రూ.120కు చేరింది. చిత్తూరు జిల్లా మదనపల్లి నుంచి టమోటాను, కడప జిల్లా మైదుకూరు నుంచి పచ్చిమిర్చి దిగుమతి చేసుకుంటున్నారు. వంకాయల ధరలోనూ పెరుగుదల కనిపిస్తోంది. డొమ్మేరు రకం వంకాయలు కిలో రూ.80 వరకూ ధర ఉంది. కడప జిల్లా గిద్దలూరు నుంచి అంకూరు చిక్కుళ్లు, వంకాయలు తెస్తున్నారు. బహిరంగ మార్కెట్లలోని ధరలతో పోల్చితే అధికారుల నియంత్రణలోని రైతుబజార్లలో ధరలు కాస్త తక్కువే అనిపించినా క్వాలిటీలో రాజీ పడాల్సి ఉంటుందనేది అందరికీ తెలిసిందే. ధనికవర్గాలకు దీని వల్ల ఎలాంటి ఇబ్బంది లేకపోయినా మధ్యతరగతి, సామాన్యజీవులకు మాత్రం భారంగా మారుతోంది.

అప్పటి వరకూ భరించాల్సిందే..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాలైన సీతానగరం, కడియం మండలాలతోపాటు కోరుకొండ మండలం నుంచి రాజమహేంద్రవరం మార్కెట్లకు కూరగాయలు ఎక్కువగా వస్తుంటాయి. టమోటా సీతానగరం మండలంలోని రాజంపేట, కూనవరం ప్రాంతాల్లో ఎక్కువ సాగు చేస్తారు. కడియం ఏరియాలో టమోటా సాగు విస్తీర్ణం చాలా తక్కువ. టమోటా సాగుకు వాతావరణం ప్రతిఏటా ఆగస్టు, సెప్టెంబరులో మాత్రమే అనుకూలంగా ఉంటుంది. దీంతో లోకల్ టమోటా డిసెంబరులో మాత్రమే చేతికి అందుతుంది. అలాగే, లోకల్‌గా బీర, బెండ, దొండ, ఆనబ, వంకాయ వంటి కూరగాయల సాగు ఇప్పుడిప్పుడే ప్రారంభిస్తున్నారు. వీటి దిగుబడులు రావాలంటే దాదాపు నెలన్నర సమయం పడుతుందని చెబుతున్నారు. అప్పటి వరకూ బయటి సరుకుపైనే ఆధారపడాల్సి ఉంటుంది. అప్పటి వరకూ ధరలు భరించక తప్పని పరిస్థితి ఉంటుంది.

లభ్యత తక్కువ, డిమాండ్ ఎక్కువ...

రావులపాలెం సమీపంలోని మడికి మార్కెట్‌కు ఆ చుట్టుపక్కల రైతులు సాగుచేసే కొన్ని రకాల కూరగాయలు వస్తున్నా హోల్‌సేల్ మార్కెట్ కారణంగా ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వ్యాపారులు ఎక్కువ ధరపెట్టి పాడుకుని తరలించుకుపోతుంటారు. దీంతో దాని ప్రభావం లోకల్ మార్కెట్లపైనా పడుతుంది. మార్కెట్‌లో లభ్యత తక్కువ, డిమాండ్ ఎక్కువ కారణంగా కూరగాయల ధరలు దిగిరావడంలేదు. ఈ పరిస్థితి మరి కొన్నాళ్లు తప్పకపోవచ్చనే అభిప్రాయం రైతులు, వ్యాపారుల్లో వ్యక్తమవుతోంది.

ధరలు ఎలా ఉన్నాయంటే...

రెండు వారాల క్రితం ఉన్న కూరగాయల ధరలకు ఇప్పుడున్న ధరలకు అసలు పోలికలేదు. కొన్ని కూరగాయలు రెట్టింపు ధర పెరిగితే, పచ్చిమిర్చి ధర మూడింతలు ఎక్కువైంది. అంతలా రేట్లు భగ్గుమంటున్నాయి. బహిరంగ మార్కెట్లలో ధరలను పరిశీలిస్తే ... కిలో టమోటా రూ.30 నుంచి రూ.60కు పెరిగింది. డొమ్మేరు వంకాయలు రూ.40 నుంచి రూ.80కి, పచ్చిమిర్చి 40 నుంచి రూ.120కి, బీరకాయలు రూ.40 నుంచి రూ.60కి, దొండకాయలు రూ.30 నుంచి 60కి, చిక్కుళ్లు రూ.50 నుంచి రూ.110కి, క్యాప్సికం రూ.40 నుంచి 120కి ధర పెరిగిపోయింది. రైతుబజార్లలోనూ ధరలు ఎక్కువగానే ఉన్నాయి. కిలో పచ్చిమిర్చి రూ.55, టమోటా రూ.30, డొమ్మేరు వంకాయలు రూ.54, సర్పవరం గులాబీరకం రూ.48, తెలుపుచార రూ.40, నలుపు రూ.44, బీరకాయలు రూ.44, దొండకాయలు రూ.38, చిక్కుళ్లు రూ.70, క్యాప్సికం రూ.90గాఉంది. ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని రైతుబజార్లలోని రైతులు, వ్యాపారులు చెబుతున్నారు.

మధ్యాహ్న భోజనం తిని 21 మంది విద్యార్థులకు అస్వస్థత

- పాఠశాలలో పులిహోర, టమోటా పచ్చడి వడ్డింపు
- తిన్న పది నిమిషాల్లో కొందరికి వాంతులు, కడపునొప్పి
- గౌరిదేవిపేట పీహెచ్‌సీకి తరలింపు



గౌరిదేవిపేట పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

ఎటపాక,జూలై 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తిని 21 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన అల్లూరి జిల్లా ఎటపాక మండలం గౌరిదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగింది. పాఠశాలలో 3 నుంచి 10వ తరగతి వరకు 139 విద్యార్థులు చదువుతు న్నారు. శుక్రవారం మధ్యాహ్న భోజనం సమయంలో విద్యార్థులకు పులిహోర, టమోటా పచ్చడి వడ్డించారు. అది తిన్న విద్యార్థులు పది నిమిషాల్లో అస్వస్థతకు లోనయ్యారు. వెంటనే వారిని సమీపంలో ఉన్న పీహెచ్‌సీకి తరలించారు. మొత్తం 21మంది అస్వస్థతకు గురవ్వగా అందులో ఐదేళ్ల నుంచి 15 ఏళ్లలోపు విద్యార్థులే ఉన్నారు. అందులో ఆకుల రామలక్ష్మీ, బొగ్గా ప్రేమిక, రాయి లోకేశ్‌కు వాంతులు కావడంతో సెలైన్లు ఎక్కించి చికిత్స అందించారు. మరో 18 మంది విద్యార్థులకు కడుపు నొప్పి రావడంతో ప్రథమ చికిత్స చేశారు. అయితే ఊడికీ ఉడకని పులిహోర తినడం వల్లే విద్యార్థులకు అజీర్తీ చేసిందని, దాంతో అస్వస్థతకు గురైనట్టు వైద్యాధికారి దీపీనాగ్ తెలిపారు. కాగా మధ్యాహ్న భోజన నిర్వాహకులు వంటషెడ్డులేక బరకాలు కట్టి అపరిశుభ్ర వాతావరణంలో వంటలు తయారుచేస్తున్నట్టు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. బరకాలపై నుంచి ఆహారంపై ఈగలు, బొద్దింకలు పడుతున్నాయని విద్యార్థులు చెప్తున్నారు.

విచారణకు పీవో ఆదేశం

విద్యార్థులకు అస్వస్థత విషయం తెలుసుకున్న ఐటీడీఏపీవో అపూర్వ భరత్ వెంటనే స్పందించారు. ఘటనపై వెంటనే విచారణ జరిపి నివేదిక అందజేయాలని ఎంఈవో సరియం రాజులును ఆదేశించారు. దాంతో ఎంఈ వెంటనే గౌరిదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాలకు చేరుకుని ఉపాధ్యాయులతో విచారణ జరిపారు. ఘటనకు గల కారణాలు, విద్యార్థులకు వడ్డించిన ఆహారం విషయంపై అడిగి తెలుసుకున్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పీవో అడిగి తెలుసుకున్నారు.

వివాదాల పరిష్కారంలో మన ధోరణిదే ముఖ్య పాత్ర : పీడీజే సునీత



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పీడీజే సునీత

రాజమహేంద్రవరం, జూలై 11(ఆంధ్రజ్యోతి): కుటుంబం, సమాజంలో వివాదాలు రావడం సహజమని వాటిని ఎలా పరిష్కరించుకోవాలనే అనే అంశంలో మన ధోరణి ముఖ్య పాత్ర వహిస్తుందని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ గంధం సునీత పేర్కొన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన న్యాయవాద మధ్యవర్తిత్వంపై ప్రొఫెషనల్- ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. మధ్యవర్తిత్వంలో శిక్షణ ద్వారా సమస్యల పరిష్కారానికి సహకార దృక్పథాన్ని అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీలక్ష్మీ, కేరళకు చెందిన సీనియర్ ట్రైనర్లు థాంకచన్, సురేశ్, న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

రేపు అమలాపురంలో ఉచిత మెగా వైద్యశిబిరాలు

అమలాపురం టౌన్, జూలై 11(ఆంధ్రజ్యోతి): పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాల్లో భాగంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్టు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కంచర్ల వెంకట్రావు (బాబి) తెలిపారు. ఉమ్మడి జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి కుసుమంచి పాపారావు, అమలాపురం వాసవీ కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు నంబూరి సత్యనారాయణమూర్తి, వరదా సూరిబాబు, పోశెట్టి సూరిబాబు, లక్కింశెట్టి బాబులు, కాసు శ్రీనివాస్‌లతో కలిసి శుక్రవారం ఆయన అమలాపురంలో మాట్లాడారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం, అమలాపురం వాసవీ కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. వెరికోస్ వెయిన్స్, గుండె, ఆర్థోపెడిక్, గ్యాస్ట్రో, స్కిన్, గైనిక్, డెంటల్, ఈఎన్‌టీ సంబంధిత సమస్యలకు సంబంధించిన వైద్యులు శిబిరంలో అందుబాటులో ఉంటారన్నారు. ఉచితంగా మందులు ఇవ్వడమే కాకుండా ఈసీజీ, ఎకో వంటి టెస్టులతో పాటు రక్త పరీక్షలు నిర్వహిస్తామన్నారు. దంత సమస్యలకు సంబంధించి క్లీనింగ్, సిమ్మెంట్ ఫిల్లింగ్ వంటివి ఉచితంగా చేయనున్నట్టు వెల్లడించారు. అమలాపురంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి వైశ్య సంఘ పచ్చిగోళ్ల జనార్దనరావు కల్యాణ మండపం, కొల్లూరి సత్యనారాయణమూర్తి మినీ కల్యాణ మండపాల్లో వైద్య శిబిరాలను ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అమ్మ దగ్గరికి వెళ్తా...

తల్లి మృతి తట్టుకోలేక కొడుకు ఆత్మహత్య



మరణించిన వెంకటేశులు

బిక్కవోలు, జూలై 11 (ఆంధ్రజ్యోతి): తల్లి మృతిని తట్టుకోలేక కొడుకు గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బిక్కవోలు ఎస్ఐ వి.రవిచంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం రంగాపురానికి చెందిన కానాటి వెంకటేశులు (30) తల్లి 3 నెలల క్రితం మృతిచెందింది. అప్పటి నుంచి వెంకటేశులు తల్లిపై బెంగపెట్టుకుని మతిస్థిమితం లేకుండా ఉండడంతో రాజమహేంద్రవరం మానస ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. అయితే తరచూ తన తల్లి వద్దకు వెళ్లిపోతాననేవాడు. గురువారం ఉదయం అతడు గడ్డి మందు తాగి వాంతులు చేసుకోవడంతో భార్య ప్రశ్నించగా మా అమ్మ వద్దకు వెళ్లిపోతున్నానని తెలపడంతో వెంటనే అతడిని అనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడని ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

మద్యానికి బానిసై ఆత్మహత్యాయత్నం

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



పాండవులు (ఫైల్)

గొల్లప్రోలు రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలులో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన వ్యక్తి శుక్రవారం తెల్లవారుజామున మరణించాడు. గ్రామానికి చెందిన మాగిరెడ్డి పాండవులు(47) మద్యానికి బానిసై ఇంటి నుంచి తరచూ వెళ్లిపోవడం, కొంతకాలానికి తిరిగి రావడం చేస్తున్నాడు. ఇదే రీతిలో ఈనెల 10న ఇంటికి తిరిగి వచ్చిన అతడు పేలు మందును మద్యంలో కలిపి తాగాడు. అతడిని కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొం దుతూ పిఠాపురం ప్రభుత్వాసుపత్రిలో మరణించాడు. మృతుడి కుమారుడు నాగబాబు ఫిర్యాదుతో గొల్లప్రోలు ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి



రాజేశ్ (ఫైల్)

దేవరపల్లి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో యువకుడు మృతిచెందిన సంఘటన తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం గొల్లగూడెంలో జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. గోపాలపురం మండలం వేలచింతల గూడెనికి చెందిన మందపాటి రాజేశ్ (20) గొల్లగూడెంలో కేబుల్ ఫైబర్‌నెట్‌లో పోతుల శ్రీనివాస్ వద్ద పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం గొల్లగూడెం దగ్గర కేబుల్‌వైర్‌ను ఎలక్ట్రికల్ స్తంభానికి కడుతుండగా 11కేవీ విద్యుత్‌వైరు తగలడంతో నిచ్చెన పై నుంచి రాజేశ్ కింద పడడంతో తీవ్ర గాయాలుకాగా గోపాలపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యాధికారులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్టు చెప్పారు. కుటుంబసభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



తునిరూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని రైల్వే పోలీసుస్టేషన్ పరిధిలో నర్సీపట్నం రోడ్డు రైల్వే స్టేషన్ యార్డు వద్ద రైలు పట్టాలు దాటుతున్న గుర్తుతెలియని వ్యక్తిని శుక్రవారం రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సుమారు 40ఏళ్ల వ్యక్తి మృతి చెందాడని, నలుపు రంగు షాట్, ఎడమచేతిపై మిర్సో అనే పచ్చబొట్టు ఉందని రైల్వే పోలీస్‌స్టేషన్ ఎస్ఐ జి.శ్రీనివాసరావు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురీలో ఉంచామని, వివరాలు తెలిస్తే 9490619020లో సంప్రదించాలని కోరారు.

'అన్నవరం'లో అభివృద్ధి పనులకు ఆమోదం

- రూ.70 లక్షలతో సీసీకెమెరాల రికార్డింగ్ సామర్థ్యం 90 రోజులకు పెంపుదల
- రూ.23 లక్షలతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా డివైడర్స్ ఏర్పాటు

అన్నవరం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధిలో శుక్రవారం పలు అభివృద్ధి పనుల అంశాలను చైర్మన్ ఐవీ రోహిత్ ఆమోదించారు. ఈవో వీర్ల సుబ్బారావు, ఇతర అధికారులు ప్రతిపాదించిన అంశాలపై చర్చించి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ప్రధానంగా రూ.70 లక్షలతో సీసీకెమెరాల రికార్డింగ్ బ్యాకప్ సామర్థ్యాన్ని 90రోజులకు పెంచేందుకు అవసరమైన సర్వర్ల కొనుగోలు, హార్డ్‌డిస్కుల ఏర్పాటుకు సిద్ధం చేసిన అంచనాలు ఆమోదించి దేవదాయ కమిషనర్ అనుమతితో చేపట్టాలని నిర్ణయించారు. రూ.27లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న మెట్ల మార్గంలో స్ట్రీట్‌లైట్స్, సౌండ్‌సిస్టమ్, సీసీకెమెరాలు, ప్యానల్‌బోర్డు, కేబుల్ ఏర్పాటుకు అంచనాలకు అంగీకారం తెలిపారు. రూ.23 లక్షలతో రత్నగిరి, సత్యగిరిపై వివిధ ప్రదేశాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రీకాస్ట్ ఆర్‌సీసీ6 డివైడర్స్ ఏర్పాటుకు అంచనాలు, రూ.26 లక్షలతో సత్యగిరి పవర్‌హౌస్ నుంచి విష్ణుసదన్ వద్దకు పాడైన కేబుల్ స్థానంలో నూతనంగా కొనుగోలు చేయడానికి, రూ.18.65 లక్షలతో వ్రత మండపాల వద్ద స్లాబ్‌లీకులు అరికట్టడం తదితర పనులకు, కనకదుర్గ, వనదుర్గ ఆలయం రంగులు వేసేందుకు ఇటీవల పిలిచిన టెండర్లలో లోయస్ట్ టెండర్‌ను ఆమోదించారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రూ.6.75 లక్షలతో రోడ్డు విస్తరణ చేపట్టి సీసీరోడ్డు వేయడానికి తయారుచేసిన అంచనాలను రూ.9.25 లక్షలతో పంపా రిజర్వాయర్ నుంచి బోర్‌వెల్స్‌కు వెళ్లే మార్గానికి ర్యాంప్ ఏర్పాటుకు తయారుచేసిన అంచనాలను ఆమోదించి నియమ నిబంధనల మేరకు పనులు చేయాలని సూచించారు. సమావేశంలో ఏఈవోలు, ఇంజనీరింగ్, విద్యుత్‌విభాగ అధికారులు, సూపరెంటెండెంట్‌లు పాల్గొన్నారు.

చిన్నారిని బలిగొన్న పైపులైన్ గొయ్యి

గోతిలో పడి నాలుగేళ్ల బాలుడి మృతి



మృతిచెందిన బాలుడు శ్రీను

దివాన్‌చెరువు, జూలై 11 (ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా దివాన్‌చెరువులోని రేగులచెరువు జంగాల కాలనీలో పైపులైన్ కోసం తీసిన గొయ్యి నాలుగేళ్ల చిన్నారిని బలిగొంది. స్థానికుల వివరాల ప్రకారం.. స్థానిక గ్రామ పంచాయతీ సిబ్బంది పైపులైన్ మరమ్మతు కోసం వారం రోజుల క్రితం తవ్విన గోతిలోకి నీరు చేరింది. జంగాల కాలనీలో నివసించే కడమంచిలి దుర్గారావు కుమారుడు శ్రీను (4) శుక్రవారం సాయంత్రం ఆడుకునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తూ ఆ గోతిలో పడిపోయాడు. ఈ విషయాన్ని తోటి పి ల్లలు శ్రీను తల్లిదండ్రులకు తెలియజేశారు. వారు వెంటనే చేరుకుని చూసేసరికి అప్పటికే శ్రీను మృతిచెందాడు. దీంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. సమాచారం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, వైసీపీ నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, కూటమి నాయకులు ఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. కాగా బొమ్మూరు పోలీసులు కూడా ఘటనా స్థలం వద్దే ఉన్నారు. అయితే తమకు ఏ ఫిర్యాదు అందలేదని ఎస్ఐ మురళీమోహన్ ఆంధ్రజ్యోతికి తెలిపారు.

గంజాయితో వ్యక్తి అరెస్టు

గండేపల్లి, జూలై 11(ఆంధ్రజ్యోతి): 2 కిలోల గంజాయితో వ్యక్తిని అరెస్టు చేసినట్టు జగ్గంపేట సీఐ వైఆర్‌కె శ్రీనివాస్, గండేపల్లి ఎస్ఐ యువి శివనాగబాబు తెలిపారు. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా కిర్లంపూడి గ్రామానికి చెందిన టి.రాజశేఖర్ గంజాయిని తరలిస్తుండగా పట్టుకుని 2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి పెద్దాపురం కోర్టులో ప్రవేశపెట్టగా 14 రోజుల రిమాండ్ విధించారు.



తొండంగి ఎంపీడీవో సస్పెన్షన్

ఉత్తర్వులు జారీ

తొండంగి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తొండంగి ఎంపీడీవో బి.రాజేశ్వర్రావును సస్పెండ్ చేస్తూ పంచాయితీ రాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఆయన శ్రీకాకుళం జిల్లా కోట బొమ్మాళి మండలంలో ఈవోపీఆర్డీ, ఎఫ్ ఏసీ ఎంపీడీవోగా పనిచేసిన సమయంలో రూ.14 లక్షల 84 వేల 900 నిధుల దుర్వినియోగానికి సంబంధించిన అభియోగాలు రుజువు కావడంతో కమిషనర్ సస్పెన్షన్ నిర్ణయం తీసుకుని ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో తుని ఎంపీడీ వోకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

దివ్యాంగుల అభ్యున్నతికి కృషి

రాజోలు, జూలై11(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం దివ్యాంగుల అభ్యున్నతికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. రాజోలు డిగ్రీ కళాశాలలో ఏఎల్ఐఎంసీవో సంస్థ ద్వారా 385మంది దివ్యాంగులకు రూ.77లక్షల విలువైన ఉపకరణాలను శుక్రవారం అందజేశారు. భవిష్యత్తులో మరికొంత మందికి ఉపకరణాలు అందిస్తామన్నారు.

వివాదాలను పరిష్కరించుకోవాలి

అమలాపురంటౌన్, జూలై 11(ఆంధ్రజ్యోతి): వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకునేందుకు మధ్యవర్తిత్వ కేంద్రంఏర్పాటు చేసినట్టు రెండో అదనపు జిల్లా జడ్జి పి.గోవర్ధన్ తెలిపారు. అమలాపురం కోర్టు ప్రాంగణంలో శుక్రవారం మధ్యవర్తిత్వం స్టాల్‌ను ఆయన ప్రారంభించి వివిధ వర్గాలతోవారితో అవగాహన సదస్సు నిర్వహించారు.

సమస్యలను గుర్తించి పరిష్కరించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు
- పలుచోట్ల 'సుపరిపాలన' కార్యక్రమాలు



అమలాపురం: ఎ.వేమవరంలో స్థానిక సమస్యలను పై టీడీపీ యాప్‌లో నమోదు చేస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు, చిత్రంలో ఎమ్మెల్సీ రాజశేఖరం



రాజోలులో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం

అమలాపురం రూరల్, జూలై 11(ఆంధ్రజ్యోతి): స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని, వాటిని పై టీడీపీ యాప్‌లో నమోదు చేస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. శుక్రవారం ఎ.వేమవరంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరంతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానిక సమస్యలను ఎమ్మెల్యే స్వయంగా నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, మాజీ జడ్పీటీసీ అధికారి జయవెంకటలక్ష్మి, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు చొల్లంగి సత్యసాయిబాబా, ప్రధాన కార్యదర్శి దేవరపల్లి వీరేష్‌కుమార్, నాయకులు మట్ట మహలక్ష్మి ప్రభాకర్, రావూరి భాస్కరరావు, మాడా మాధవి, దాసం గోపి, నెహ్రూ, మంద గెద్దయ్య, గొల్లపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారం

అల్లవరం, జూలై 11(ఆంధ్రజ్యోతి): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి దోహదపడుతోందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబురాజు ఆధ్వర్యంలో సామంతకుర్రులో టీడీపీ సుపరిపాలన తొలి అడుగులో భాగంగా ఇంటింటా ప్రచారం చేశారు. శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి పచ్చిమాల ఏడుకొండలు, వేగిరాజు వెంకట్రాజు, ఆకుల లక్ష్మణరావు, దాట్ల గోపీరాజు, సర్పంచ్ సుందరనీడి సాయికృష్ణ, కాకిలేటి సూర్యప్రకాష్, అల్లూరి గోపాలకృష్ణంరాజు, ముత్యాల బాబి, ఇసుకపట్ల రఘుబాబు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలిఅడుగు

ముమ్మిడివరం, జూలై11(ఆంధ్రజ్యోతి): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ముమ్మిడివరం నగర పంచాయతీ 17వ వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలను వివరించారు. బ్రోచర్లను ప్రజలకు అందించారు. పథకాలు వివరించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని మొబైల్ యాప్ ద్వారా అప్‌లోడ్ చేశారు. దొమ్మేటి రమణకుమార్, తాడి జానకీరామ్, బొక్కా రుక్మిణి, చిక్కాల పనసయ్య పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమ లబ్ధి

ఉప్పలగుప్తం, జూలై 11(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ లబ్ధి చేకూరుతున్నట్టు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో శుక్రవారం నంగవరంలో ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రానికి టీవీ, గ్యాస్ స్టౌ పంపిణీ చేశారు. టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు గుర్లింక చిన్నా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు అరిగెల నానాజీ, వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, సొసైటీ చైర్‌పర్సన్ చిక్కం ఉమేష్, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, నీటిసంఘం చైర్మన్ ఆకుల వెంకటరమణ, కూటమి నాయకులు రవణం మధు, ఇసుకపట్ల రఘుబాబు, గుత్తుల నాగేశ్వరరావు, పెమ్మిరెడ్డి సత్యనారాయణ, సలాది శివ, చీకట్ల ఏసు తదితరులు పాల్గొన్నారు.

సాధించిన విజయాలను వివరించండి

రాజోలు, జూలై 11(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన విజయాలను టీడీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం పిలుపునిచ్చారు. రాజోలులో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. అనంతరం రాజోలు పురవీధుల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బత్తుల రాము, వైఎస్ ఎంపీపీ పొలమూరి శ్యామ్‌బాబు, బోళ్ల సతీష్‌బాబు, చాగంటి స్వామి, బోళ్ల వెంకటరమణ, చెల్లుబోయిన శ్రీనివాస్, సర్పంచ్ కడలి సత్యనారాయణ, పామర్తి రమణ, నార్కేడుమిల్లి విష్ణు, మొల్లేటి శ్రీనివాస్, మోకా పార్వతి, చెల్లింగి జాంబవతి, పెసంగి ఏసుబాబు, రావి మురళీ, కోఆప్షన్ సభ్యుడు షేక్ ఇస్మాయిల్, మటపర్తి లక్ష్మి, అడబాల సత్యరమేష్, పిప్పళ్ల రాంబాబు, అడబాల చంటి, కసుకుర్తి త్రినాథస్వామి, కట్టా సూరిబాబు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి



ధర్నా నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

అమలాపురం టౌన్, జూలై 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్, డిగ్రీ చదువుతోన్న విద్యార్థులకు బకాయి పడ్డ ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలు తక్షణం విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ ఇచ్చిన హామీ మేరకు జీవో నంబరు 77ను తక్షణం రద్దు చేయాలని నినాదాలతో హోరెత్తించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లాశాఖ అధ్యక్షుడు కేఎస్‌సీహెచ్ వెంకట్, ప్రధాన కార్యదర్శి జి.రవికుమార్ ఆధ్వర్యంలో తొలుత నల్లవంతెన వద్ద నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టి బకాయి పడ్డ రూ.6400 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణం విడుదల చేయాలని నినాదాలతో హోరెత్తించారు. ఉద్యోగాలకు వెళదామంటే సర్టిఫికెట్లు లేక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని వివరిస్తూ కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పల్లంకుర్రులో 'తొలి అడుగు'

కాట్రేనికోన, జూలై 11(ఆంధ్రజ్యోతి): పల్లంకుర్రు పంచాయతీ గొల్లగరువు, చీకురుమెల్లి వారిపేటల్లో శుక్రవారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఇంటింటా కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేశారు. కార్యక్రమంలో గుత్తుల సాయి, మాజీ జడ్పీటీసీ ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, వెంట్రు సుధీర్, ఇసుకపట్ల అమ్మాజీరాంబాబు, ఇసుకపట్ల గోవింద్, సాపే రూప, వరసాల రాంప్రకాష్, మేడపాటి గణేష్, గాలి రుద్రం, సలాది శివ, యనమదల వెంకటరమణ, వాసంశెట్టి సుబ్రహ్మణ్యం, చీకురుమెల్లి రాజశేఖర్, కందేరి సాయి, చీకురుమెల్లి వెంకన్నబాబు పాల్గొన్నారు.

వరదలు సమయంలో వీఆర్వోలు అందుబాటులో ఉండాలి

పి.గన్నవరం, జూలై 11(ఆంధ్రజ్యోతి): వరదల సమయంలో వీఆర్వోలు గ్రామాల్లోనే ఉండాలని తహశీల్దార్ పి.శ్రీపల్లవి సూచించారు. తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం వీఆర్వోలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలో 20గ్రామాలుండగా 12గ్రామాలు గోదావరి తీరం వెంబడి ఉన్నా యన్నారు. వరదల సమయం కావడంతో ప్రజలకు వీఆర్వోలు అందుబాటులో ఉండాలని, సెలవులు కూడా రద్దు చేశామన్నారు. గంటిపెదపూడి, ఉడిమూడి పరిధిలోని బూరుగులంక, పెదపూడిలంక, అరిగెలవారిపేట, ఉడిమూడిలంక గ్రామాల ప్రజలు ఇంజన్ పడవలపై రాకపోకలు సాగిస్తున్నారని, పోలీసు, రెవెన్యూ సిబ్బంది నదీపాయ వద్ద అందుబాటులో ఉంటారని తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్ ఎం.సత్యనారాయణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ వివాహ పరిచయవేదిక

మామిడికుదురు, జూలై 11(ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాల నాయీ బ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదిక శనివారం ఉదయం 9నుంచి సాయంకాలం 4గంటల వరకు కాకినాడలోని కల్పనా సెంటర్‌లో గల సూర్యకళా మందిర్‌లో జరుగుతుందని కమిటీ ఉపాధ్యక్షుడు కె.వెర్రియ్య తెలిపారు. పరిచయ వేదికకు హాజరయ్యేవారు ఫొటో, బయోడేటాను తీసుకురావాలని కోరారు.

శాకంబరిగా అమ్మవార్ల దర్శనం



అమలాపురం: బందారులంకలో అమ్మవార్లకు ఆషాఢం సారె సమర్పించిన భక్తులు





అమలాపురం:ఈదరపల్లిలో శాకంబరిగా కనకదుర్గమ్మ
ముమ్మిడివరం: శాకంబరిదేవిగా విజయదుర్గమ్మ

అమలాపురం టౌన్/రూరల్, జూలై 11(ఆంధ్రజ్యోతి): బండారులంక బిళ్లవారివీధిలో వేంచేసి ఉన్న శ్రీపద్మావతి అలివేలు మంగ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో అమ్మవార్లను శాకంబరిగా, స్వామిని శాకంబరునిగా వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో ప్రత్యేక అలంకారం చేయించారు. శ్రీశ్రీనివాసా బాలమిత్ర సంఘం ప్రతినిధులు చింతపట్ల బాబు, అంకం నాగసత్యనారాయణ, బిళ్ల విశ్వేశ్వరరావు, అంకం పెదరాజు తదితరుల ఆధ్వర్యంలో అమ్మవార్ని శాంకబరిగా అలంకారం చేయడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం శ్రీశ్రీనివాసా అన్నదాన మహిళా సేవాసమితి ఆధ్వర్యంలో అమ్మవార్లకు ఆషాడం సారె సమర్పించారు. ముత్తయిదువులు ఊరేగింపుగా వివిధ రకాల స్వీట్లు, పండ్లు, పసుపు, కుంకుమ, గాజులు అమ్మవార్లకు సమర్పించారు. ఆలయ అర్చకులు బీరక భీమ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా చింతపట్ల సీతారత్నం, బట్టు లక్ష్మి, బాసిన సుజాత, బట్టా శ్రీదేవి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు. అమలాపురం హౌసింగ్‌బోర్డు కాలనీలోని శ్రీకల్యాణ దుర్గమ్మను ఆషాఢమాసం సందర్భంగా గాజుల గౌరీ దేవిగా ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం మహిళలు మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా అమ్మవారికి సారె తీసుకువచ్చి సమర్పించారు. వివిధ రకాల స్వీట్లు, పండ్లు నైవేద్యంగా సమర్పించారు. ఈదరపల్లి వంతెన వద్ద జట్టు కార్మికుల ఆధ్వర్యంలో కనకదుర్గమ్మను శాకంబరిగా ప్రత్యేకంగా అలంకరించారు.

శాకంబరిదేవిగా విజయదుర్గమ్మ

ముమ్మిడివరం, జూలై 11(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం నగర పంచాయతీ పెద్ద వంతెన వద్ద గల విళ్ల ఈశ్వరమ్మవారి ఆలయంలోని శ్రీ విజయదుర్గమ్మ శాంకబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాఢమాసం శుక్రవారం అమ్మవారికి వెత్సా వీరేష్-బంగారమ్మ దంపతులు 200కిలోల పలు రకాల కూరగాయలు, ఆకుకూరలు అమ్మవారికి సమర్పించగా వాటిని అమ్మవారికి అలంకరించారు. విళ్ల ఈశ్వరరావు, గణేశుల ఆధ్వర్యంలో అర్చకుడు అంగర విజయరామాచార్యులు, లక్ష్మీనరసింహాచార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

శాకంబరిగా కనకదుర్గమ్మ

మామిడికుదురు, జూలై 11(ఆంధ్రజ్యోతి): పాశర్లపూడి బాడవలో వైనతేయ నదీ తీరంలో వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ శాకంబరిదేవిగా శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాఢ మాసం సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో విశేషంగా అలంకరించారు. ఈసందర్భంగా ఆలయంలో జరిగిన కుంకుమార్చన పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త తోరం రమణారావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

ఉపాధ్యాయులు సిలబస్ పూర్తిచేయాలి



విద్యార్థులతో మమేకమై మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీంబాషా

మలికిపురం, జూలై 11(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు అకడమిక్ క్యాలెండర్ ప్రకారం సిలబస్‌ను పూర్తిచేయాలని జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీంబాషా అన్నారు. శుక్రవారం మేడిచర్లపాలెం, మలికిపురం యూపీ పాఠశాలలను, విశ్వేశ్వరాయపురంలో హైస్కూలు, ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థులతో మమేకమయ్యారు. విద్యార్థులకు చదువు, దస్తూరి తదితర అంశాలపై మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిల్లలకు అకడమిక్ క్యాలెండర్ ప్రకారం సిలబస్‌ను పూర్తి చేయాలన్నారు. టెక్నాలజీని అందిపుచ్చుకునే విధంగా విద్యార్థి దశ నుంచే అవగాహన కమిటీలు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ పాఠశాల ఉన్నత ఫలితాలు అందుకునేలా ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలన్నారు. ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బందిపై ఫిర్యాదు

ఉప్పలగుప్తం, జూలై 11(ఆంధ్రజ్యోతి): ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ లైన్‌మన్లు స్థానికంగా నివాసముండాలని ట్రాన్స్‌కో ఈఈ కె.రాంబాబు సూచించారు. గొల్లవిల్లిలో జరిగిన వినియోగదారుల సమావేశంలో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుకు విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండటం లేదంటూ పలువురు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఈఈ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ట్రాన్స్‌కో అధికారులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

మంత్రి, నామినేటెడ్ ఎమ్మెల్యేల నియామకం



మంత్రి జాన్‌కుమార్, ఎమ్మెల్యేలు తీపాంతన్, రాజశేఖరన్, సెల్వం వెలయుధన్

యానాం, జూలై 11(ఆంధ్రజ్యోతి): కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో ముగ్గురు నామినేటెడ్ ఎమ్మెల్యేలతో పాటు మంత్రివర్గంలోకి ఒకరికి స్థానం కల్పిస్తూ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పుదుచ్చేరిలో పార్టీ బలోపేతానికి బీజేపీ దిద్దుబాటు చర్యల్లో భాగంగా ముగ్గురు నామినేటెడ్ ఎమ్మెల్యేలతో పాటు ఒక మంత్రితో గత నెలలో రాజీనామా చేయించిన విషయం విధితమే. దీంతో వారి స్థానంలో మరో నలుగురికి అవకాశం కల్పించింది. మంత్రిగా జాన్‌కుమార్‌కు, నామినేటెడ్ ఎమ్మెల్యేలుగా ఈ.తీపాంతన్, జీఎస్ఎస్ రాజశేఖరన్, సెల్వం వెలయుధన్‌లు నియమిస్తూ కేంద్ర హోంత్రిత్వ శాక ఉత్తర్వులు జారీ చేసింది. రెండు రోజుల్లో వారు బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. ఈసందర్భంగా మంత్రిగా నియమితులైన జాన్‌కుమార్, నామినేటెడ్ ఎమ్మెల్యేలు తీపాంతన్, రాజశేఖరన్, వెలయుధన్‌లకు బీజేపీ యానాం అధ్యక్షుడు కనకాల రాజు అభినందనలు తెలిపారు.

రాజోలు డిపో సందర్శన

రాజోలు, జూలై 11(ఆంధ్రజ్యోతి): ఏపీఎస్ ఆర్టీసీ రాజోలు డిపోను జోన్-2 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయరత్నం శుక్రవారం సందర్శించారు. డిపో పరిధిలోని డ్రింకింగ్ వాటర్ సౌకర్యం, టాయిలెట్లను పరిశీలించారు. గ్యారేజీ, పెట్రోలు బంకు, కార్గో కార్యాలయాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎనిమిది మంది ఎంపిక

అమలాపురం టౌన్, జూలై 11(ఆంధ్రజ్యోతి): అమలాపురం విద్యానిధి విద్యా సంస్థల ప్రాంగణంలో శుక్రవారం జిల్లాస్థాయి అండర్-15 చెస్ పోటీలు నిర్వహించారు. కోనసీమ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలకు జిల్లా నలుమూలల నుంచి పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. వారిలో బాలుర విభాగం నుంచి నలుగురు, బాలికల విభాగం నుంచి నలుగురిని రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపిక చేసినట్టు చెస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి తాడి వెంకటసురేష్ తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో బాలుర విభాగంలో బండారు నానిబాబు ప్రథమ, తాడి సాయివెంకటేష్ ద్వితీయ, సాధనాల శ్రీసంతోష్ తృతీయ, ఫణిశెట్టి సాయిఅవినాష్ నాల్గో స్థానం సాధించారు. బాలికల విభాగంలో ఫణిశెట్టి ధరణి ప్రథమ, బొద్దు శాన్వి ద్వితీయ, గుత్తుల వైష్ణవి తృతీయ, పితాని సాయిలిఖిత నాల్గో స్థానం సాధించారు. వీరు ఎనిమిది మంది విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని వెంకటసురేష్ తెలిపారు. విజేతలకు విద్యానిధి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారాయుడు బహుమతులు అందజేశారు.

నాగాదిత్యన్ సేవలు ప్రశంసనీయం

అమలాపురం రూరల్, జూలై 11(ఆంధ్రజ్యోతి): యువతతో పాటు చిన్నారులకు ఆత్మరక్షణ విద్యలను నేర్పిస్తున్న ప్రముఖ పంచాంగకర్త, జోతిష్య పండితుడు ఉపద్రష్ట నాగాదిత్యన్ సేవలు ప్రశంసనీయమని సంస్కారభారతి జిల్లా శాఖ ప్రతినిధులు కొనియాడారు. సంస్కారభారతి జిల్లా శాఖ అధ్యక్షురాలు శ్రీగిరి పద్మావతి ఆధ్వర్యంలో కొంకాపల్లిలోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ భవనంలో సన్మానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. తొలుత భట్నవిల్లికి చెందిన ఆకెళ్ల బాలభాను అవధాన ప్రక్రియ విశిష్టతను వివరించడంతో పాటు అవధానం చేశారు. అనంతరం నాగాదిత్యన్-సూర్యకుమారి దంపతులు, బాలభానును సంస్కారభారతి తరపున ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. సంస్కారభారతి ప్రధాన కార్యదర్శి వీవీఆర్ నాయుడు, ప్రతినిధులు వేదనభట్ల సాయిలక్ష్మి, ఎం.సాయివరప్రసాద్, శ్రీగిరి గోపాలకృష్ణ, కూచిమంచి కృష్ణ, యెండూరి సీత, వాద్రేవు వాణి, యర్రమిల్లి సత్యనారాయణమూర్తి, సప్పా నాగేశ్వరరావు, తేతలి సత్యనారాయణరెడ్డి, బందా ఆర్.కామేశ్వరరావు, కేకేవీ నాయుడు, శిష్టా శ్రీహరి, ఆకొండి పవన్, పుత్సా కృష్ణకామేశ్వర్ పాల్గొన్నారు.

ఉద్యోగుల యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

అమలాపురం రూరల్, జూలై 11(ఆంధ్రజ్యోతి): ఎంప్లాయీస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం అమలాపురం ఆర్టీసీ డిపో ప్రాంగణంలోని యూనియన్ కార్యాలయం వద్ద నిర్వహించారు. పీవీ రమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఏఐటీయూసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కొప్పుల సత్తిబాబు ముఖ్యఅతిథిగా హాజరై ఎంప్లాయీస్ యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. ఆర్టీసీ కార్మికులందరినీ పూర్తిగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని సత్తిబాబు డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు మేడిది శ్రీనివాసరావు, డిపో కమిటీ సభ్యుడు, గ్యారేజీ కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డైరీల పంపిణీ

అమలాపురం రూరల్, జూలై 11(ఆంధ్రజ్యోతి): పేరూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1980-85 పూర్వ విద్యార్థి ఖండవల్లి గోపాలకృష్ణ ఆర్థిక సాయంతో పాఠశాలలోని విద్యార్థులందరికీ శుక్రవారం విద్యార్థి దినచర్య డైరీలను పంపిణీ చేశారు. పూర్వ విద్యార్థి ప్రతినిధుల సమక్షంలో విద్యార్థి దినచర్య డైరీలను హెచ్ఎం నంద్యాల విజయకుమారి ఆవిష్కరించి విద్యార్థులకు పంపిణీ చేశారు. స్టాఫ్ సెక్రటరీ నాగిరెడ్డి శివప్రసాద్, సుబ్బరాయశర్మ, ఫిజికల్ డైరెక్టర్ పెచ్చెట్టి రామకృష్ణ, పూర్వ విద్యార్థులు తోట శ్రీలక్ష్మి, చుండూరు శ్రీనివాస్, గుమ్మళ్ల శ్రీనివాసరావు, వాసర్ల చంద్రమోహన్, బద్రి వరప్రసాద్, ఆదుర్తి వెంకటఅప్పారావు పాల్గొన్నారు. అనంతరం పేరూరు క్లస్టర్ కార్యదర్శి చెరుకూరి వెంకటసుబ్రహ్మణ్యకృష్ణమూర్తి, హెచ్ఎంలను పూర్వ విద్యార్థులు సత్కరించారు.

స్పెషల్ డ్రైవ్

అమలాపురం టౌన్, జూలై 11(ఆంధ్రజ్యోతి): అమలాపురం మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో సఫాయి అప్నా, బీమారీబాగో కార్యక్రమం నిర్వహించారు. పురపాలక సంఘ కార్యాలయం నుంచి బస్టాండు సెంటర్, గడియారస్తంభం సెంటర్ వరకు నిర్వహించారు. రోడ్డుపై ఆక్రమణలు, అనధికార ఫ్లెక్సీలను కమిషనర్ నిర్మల్ కుమార్, మున్సిపల్ సిబ్బందితో స్వయంగా తొలగించారు. పారిశుధ్య కార్మికులతో రోడ్లను శుభ్రం చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, డీఈఈ సత్యనారాయణ, ఏఈఈలు మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పీఏసీఎస్‌ల త్రిమెన్ కమిటీల జాబితా విడుదల

ముమ్మిడివరం, జూలై 11(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల త్రిమెన్ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నియామకపు ఉత్తర్వుల జాబితా శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయానికి చేరాయి. ముమ్మిడివరం మండలానికి సంబంధించి ఆరు పీఏసీఎస్‌లలో ఐదు పీఏసీఎస్ చైర్‌పర్సన్లను టీడీపీకి కేటాయించగా ఒక చైర్‌పర్సన్ జనసేనకు కేటాయించారు. ముమ్మిడివరం పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా దొమ్మేటి అనంతసత్యబాసువెంకటరమణకుమార్, పర్సన్లగా యలమంచిలి బాలరాజు, నిమ్మకాయల విశ్వేశ్వరరావు, ఠాణేలంక పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా గోదశి పుండరీష్ (జనసేన), పర్సన్లగా బొక్కా శ్రీనివాసరావు, పళ్ల రామారావు, అనాతవరం పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా గొలకోటి వీరవెంకటశివరామకృష్ణ(దొరబాబు), పర్సన్లగా ఉందుర్తి వెకంటలక్ష్మి, కోట శ్రీనివాసరావు, అయినాపురం పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా ఇందుకూరి పాండురంగరాజు, పర్సన్లగా మెండి ఏడుకొండలు, మట్టా తులసీరావులు, కొమానపల్లి పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా పొద్దోకు నారాయణరావు, పర్సన్లగా కేవీఎన్ మూర్తి, గుద్దటి పట్టాభిరామయ్య, కొత్తలంక పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా పెద్దిరెడ్డి సత్యనగోపాలకృష్ణ, పర్సన్లగా బొక్కా అర్జునరావు, పెన్నాడ రామకృష్ణలను నియమింప చేశారు.

సొసైటీల చైర్‌పర్సన్లు వీరే

ఉప్పలగుప్తం, జూలై 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు చైర్‌పర్సన్లను నియమిస్తూ ఉత్తర్వులు అందాయి. ఈదరపల్లి వెంకటసత్యనారాయణరాజు(శ్రీనురాజు) (ఎన్.కొత్తపల్లి సొసైటీ), మంచెం బాలకృష్ణ(గొల్లవిల్లి), ఆకేటి శ్రీనివాసరావు(పెద్ద)(భీమనపల్లి), చిక్కం ఉమేష్ (ఉప్పలగుప్తం), ఆకుల రామారావు(కూనవరం), నిమ్మకాయల సత్యనారాయణమూర్తి(పెదగాడవిల్లి), సాకా రాంబాబును(గోపవరం)నియమిస్తూ అధికారికంగా ప్రకటించారు.

మధ్యవర్తిత్వ వారోత్సవాలు

ముమ్మిడివరం, జూలై 11(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ఈనెల16వరకు నిర్వహించే మధ్యవర్తిత్వం వారోత్సవాలను విజయవంతం చేయాలని లీగల్ సర్వీస్ కమిటీ మండల చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ రహ్మతుల్లా పేర్కొన్నారు. మధ్య వర్తిత్వ ప్రయోజనాలను తెలియజేసే పోస్టర్లను విడుదల చేశారు. కరపత్రాలను పంపిణీ చేశారు. జూనియర్ కోర్టు ప్రాంగణంలో మధ్య వర్తిత్వం స్టాల్స్‌ను ఆయన ప్రారంభించారు. మీడియేషన్ ఆఫ్ నేషన్ అనే నినాదంతో మధ్య వర్తిత్వం ప్రయోజనాలను తెలియచేసే పోస్టర్లు ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు, ప్యానల్ న్యాయవాదులు జి.శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు దోనిపాటి అంజనేయులు, కేవీల్వీ ప్రసాదరావు, ఎంటీ ప్రసాద్, ఈఎస్ఎన్ బాబు, ఎం.అలీ హసన్, పోలీసులు, కక్షిదారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయ నిర్మాణానికి రూ.2.75కోట్లు విడుదల

యానాం, జూలై 11(ఆంధ్రజ్యోతి): యానాం శ్రీభూసమేత వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగసామి ప్రభుత్వం నుంచి రూ.2.75కోట్ల నిధులను మంజూరు చేశారని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తెలిపారు. పుదుచ్చేరిలో ఉన్న మల్లాడి స్థానిక మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఆలయ నిర్మాణానికి నిధులు అడిగిన వెంటనే ఆర్థిక శాఖ ఆమోదంతో నిధులు మంజూరుచేసి చెక్కును సీఎం అందించారని తెలిపారు. సీఎం ఇచ్చిన నిధులు, భక్తులు ఇచ్చే విరాళంతో తిరుమల తిరుపతి దేవస్థానం రెండోదశ పనులు చేపడతామని మల్లాడి కృష్ణారావు వివరించారు.

ఆగస్టు 21న వీరేశ్వరస్వామికి లక్ష రుద్రాక్ష పూజ



లక్ష రుద్రాక్షపూజ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు

ఐ.పోలవరం, జూలై 11(ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసశివరాత్రిని పురస్కరించుకుని ఆగస్టు 21న మురమళ్ల శ్రీభద్రకాళీసమేతవీరేశ్వరస్వామికి లక్ష రుద్రాక్ష పూజ నిర్వహిస్తున్నట్టు ఆలయ సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం మురమళ్ల టీడీపీ క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు రుద్రాక్ష పూజ గోడ పత్రికను ఆవిష్కరించారు. వారణాసి నుంచి తెచ్చిన రుద్రాక్షలతో స్వామికి పూజ చేయనున్నారు. ఈపూజాకార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు దేవాలయ కార్యాలయం లేదా అధికారిక వెబ్‌సైట్‌లో గోత్రనామాలు నమోదు చేసుకోవాలని ఏసీ సూచించారు. ఎమ్మెల్యేకు వేదాశీర్వాదం అందించి స్వామి శేషవస్త్రంతో సత్కరించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, ఆలయ పర్యవేక్షకుడు కటారి శ్రీనివాసరాజు, యనమండ్ర సత్యసీతారామశర్మ, నాగభట్ల రామకృష్ణమూర్తి, గంటి సుబ్రహ్మణ్యశాస్త్రి పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకంపై దృష్టి సారించాలి

అంబాజీపేట, జూలై 11(ఆంధ్రజ్యోతి): మార్కెట్‌లో స్వచ్ఛమైన తేనెకు మంచి డిమాండ్ ఉందని, కొబ్బరి, అరటి తోటల్లో తేనెటీగల పెంపకంపై రైతులు దృష్టిసారించాలని సంకల్ప సేవా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ రత్నకిషోర్ అన్నారు. అంబాజీపేట కృషీవల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ కార్యాలయంలో చైర్మన్ గణపతి వీరరాఘవులు అధ్యక్షతన తేనెటీగల పెంపకంపై శుక్రవారం రైతులకు అవగాహనకల్పించారు. ఎకరా కొబ్బరితోటలో రైతులు 10పెట్టెల్లో తేనెటీగల పెంచడం ద్వారా 45రోజులకు 120నుంచి 150కిలోల స్వచ్ఛమైన తేనె లభిస్తుందన్నారు. కిలో తేనెకు రూ.600 నుంచి రూ.650 ధర ఉందన్నారు. 10పెట్టెల్లో తేనెటీగలను పెంచడం ద్వారా రూ.40వేలు ఖర్చు అవుతుందన్నారు. రైతులు రూ.15వేలుపైబడి లాభాన్ని పొందవచ్చన్నారు. సంకల్ప సేవా ఫౌండేషన్ డైరెక్టర్లు సునీల్‌శశాంక్, గుబ్బల విక్రమ్ తదితరులు శిక్షణ ఇచ్చారు. ముత్యాల జమీలు, దంగేటి గిరిధర్, నిట్టాల సాయిరాం, అడ్డాల గోపాలకృష్ణ పాల్గొన్నారు.

సామాజిక సేవలో రోటరీ

మలికిపురం, జూలై 11(ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ సామాజిక సేవలో ముందు ఉండే సేవా సంస్థ అని రోటరీ ఫౌండేషన్ చైర్మన్ ఎంఎస్ వాసు అన్నారు. శుక్రవారం మలికిపురం రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార సభలో ముఖ్య అతిథిగా వాసు మాట్లాడారు. రోటరీ క్లబ్ ఆరోగ్యం, విద్య, పర్యావరణంపై పనిచేస్తోందన్నారు. రోటరీ ఇంటర్నేషనల్ మహిళల గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు పనిచేస్తోందన్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా గెడ్డం ఫిలిప్‌రాజు, బీవీ సంపత్‌కుమార్, కోశాధికారి డి.రవిచంద్రలతో ప్రమాణ స్వీకారం చేయించారు. అసిస్టెంట్ గవర్నర్ జి.సత్యవతి, పాస్ట్ ప్రెసిడెంట్ బి.ఝాన్సీబాయి, గెడ్డం తులసీభాస్కర్, కె.సీతామహలక్ష్మి, గుబ్బల బాబ్జి, నల్లి శివ, రాపాక విజయారావు పాల్గొన్నారు.

వరదలపై ఆర్డీవో సమీక్ష

అంతర్వేది, జూలై 11(ఆంధ్రజ్యోతి): గోదావరి వరదల నేపథ్యంలో మండల స్థాయి అధికారులు ప్రాణ, ఆస్తి నష్టాలు లేకుండా పనిచేయాలని ఆర్డీవో కె.మాధవి అన్నారు. శుక్రవారం సఖినేటిపల్లిలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలస్థాయి అధికారులతో గోదావరి వరదలపై ఆమె సమీక్ష నిర్వహించారు. ప్రకృతి విపత్తులు, గోదావరి వరదల దృష్ట్యా మండలస్థాయి అధికారులు స్థానికంగా ఉంటూ సహాయక చర్యలపై అప్రమత్తంగా ఉండలాన్నారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎస్‌డీసీ పి.కృష్ణమురళీవెంకటేశ్వరరావు, తహశీల్దార్ ఎం.వెంకటేశ్వరరావు, ఎస్ఐ కె.దుర్గాశ్రీనివాస్, ఎంపీపీ వీరా మల్లిబాబు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

సహకార సొసైటీ అధ్యక్షులు బాధ్యతల స్వీకరణ



కొమరగిరిపట్నం సొసైటీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మెట్ల రమణబాబును సన్మానిస్తున్న దృశ్యం

అల్లవరం, జూలై 11(ఆంధ్రజ్యోతి): కొమరగిరిపట్నం మెట్ల రామమూర్తి సహకార సొసైటీ అధ్యక్షుడిగా నియమితులైన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ప్రమాణ స్వీకారంచేసి బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా సీఈవో కొమ్మూరి సత్తిబాబు, అధ్యక్షుడు రమణబాబు, డైరెక్టర్లు కడలి శ్రీనివాసరావు, బళ్ల సత్యనారాయణలను సన్మానించారు. కొమరగిరిపట్నం లక్ష్మణేశ్వర సొసైటీ అధ్యక్షునిగా దాట్ల కృష్ణంరాజు (జనసేన), ఓడలరేవు సొసైటీ అధ్యక్షునిగా లింగం శివరామకృష్ణ ప్రసాద్ (బీజేపీ), దేవగుప్తం సొసైటీ అధ్యక్షునిగా వేగిరాజు వెంకట్రాజు (టీడీపీ), అల్లవరం సొసైటీ అధ్యక్షుడిగా కంకిపాటి గోపి(జనసేన), గోడిలంక సొసైటీ అధ్యక్షుడిగా రుద్రరాజు సురేష్‌రాజు (టీడీపీ), మొగళ్లమూరి సొసైటీ అధ్యక్షుడిగా నార్ని సత్యనారాయణ (జనసేన), గూడాల సొసైటీ అధ్యక్షుడిగా పోలిశెట్టి భాస్కరరావు (టీడీపీ) నియమితులై బాధ్యతలు స్వీకరించారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

పి.గన్నవరం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పి.గన్నవరం శివారు తాటికాయలవారిపాలెంలో రెండు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ బి.శివకృష్ణ తెలిపారు. గురువారం అర్ధరాత్రి తాటికాయలవారిపాలెం ఏటిగట్టు దిగువన లంకప్రాంతంలో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని స్థానిక లంకప్రాంత రైతులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్, ఖాళీ ట్రాక్టర్‌ను స్థానికులు పోలీసులకు అప్పగించారు. రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని చర్యలకు తహశీల్దార్ కార్యాలయానికి అప్పగించారు.

మండపేట

• కొత్తపేట • మండపేట • రామచంద్రపురం



కపిలేశ్వరపురం పుష్కరఘాట్ వద్ద వరద ఉధృతిని పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

పెరుగుతున్న గోదావరి వరద

కపిలేశ్వరపురం, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో గోదావరి వరద ఉధృతి పెరిగింది. దీంతో నదీపరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. గోదావరి వరద ఉధృతిని స్థానిక తహసీల్దార్ జి. శ్రీనివాస్ సిబ్బందితో కలిసి శుక్రవారం పుష్కరఘాట్‌వద్ద పరిస్థితిని సమీక్షించారు. ప్రస్తుతానికి కపిలేశ్వరపురం, తాతపూడి, కోరుమిల్లి, పుష్కరఘాట్‌లకు వరదనీరు చేరింది. లంక గ్రామాల్లో వరద పరిస్థితిని తహసీల్దార్ శ్రీనివాస్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట డీటీ కె.జానకిరామయ్య, సీనియర్ అసిస్టెంట్ వై.శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్ సత్తిబాబు, వీఆర్‌ఏ పి.సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

'తల్లిపేరుతో మొక్క నాటి సంరక్షిద్దాం'



పామర్రులో విద్యార్థులకు మొక్కలు అందజేస్తున్న ఆలీ

కె.గంగవరం, జూలై11 (ఆంధ్రజ్యోతి): తల్లిపేరుతో ఇంటివద్ద ఒక మొక్క నాటి దానిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని గ్రీన్‌కోర్ సమన్వయకర్త ఆలీ అన్నారు. శుక్రవారం పామర్రు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎర్ర ఈశ్వరుడు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంపకం ఒక్కటే మార్గం అని అన్నారు. తల్లి పేరుతో మొక్కలునాటి పెంచిన నాలుగు సంవత్సరాలు తరువాత బాగా పెంచిన వారికి ప్రైజ్ ఉంటుందని వివరించారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు కె.వి.రెడ్డి, మాలిని, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు యూనిఫాం అందజేత

మండపేట, జూలై 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏడిదకు జిల్లాపరిషత్ హైస్కూల్లో ప్లస్2 చదువుతున్న ఇంటర్ విద్యార్థినులు 52 మందికి గ్రామానికి చెందిన విద్యుత్ పనులు చేసే గుత్తేదారు ఎండ్ల వెంకట్రావు రూ.25వేలు విలువచేసే యూనిఫాంలను శుక్రవారం అందించి తన ఉదారతను చాటుకున్నారు. దాతల సహకారంతోనే విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందిస్తున్నామని హెచ్ఎం చింతా విజయలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, మండల వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు, మేకా జేజిబాబు, రామిశెట్టి రాజా, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ నూతిక రాజేష్, ఉపాధ్యాయులు సిద్ధాంతం వీర్రాజు, చిక్కాల నవీన్‌కుమార్, వై.విజయకుమార్, శ్రీరామ్ పాల్గొన్నారు.

బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ

కపిలేశ్వరపురం, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎన్నికల బూత్‌లెవెల్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జాతీయ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదు అధికారి, నెం.48 మండపేట నియోజకవర్గం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కెఆర్‌ఆర్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణలో న్యూఢిల్లీ వెళ్లి శిక్షణపొంది వచ్చిన నాగం నాగశివ (వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఏడిద సచివాలయం) ఓట్ల నమోదు, మార్పులు, చేర్పులు, తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ ఓటరు నమోదు అధికారి, తహసీల్దార్ జి. శ్రీనివాస్, సహాయ ఓటరు నమోదు అధికారి, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ (మండపేట) వీఏ మెహర్‌బాబా, డీటీ జానకిరామయ్య, వై.శ్రీనివాస్, వి.దేవేంద్రకుమార్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, 166 నుంచి 210 వరకు ఉన్న పోలింగ్ స్టేషన్‌లకు సంబంధించిన బూత్‌లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలలో 30మంది ఎంపిక

మండపేట, జూలై 11(ఆంధ్రజ్యోతి) మండపేట ఆలమూరు రోడ్డులో వున్న ఎస్.వీ.పీ.ఆర్ ఐటీఐలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రముఖ సంస్థ ఎల్ఎండీ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలకు 30మంది ఐటీఐ పూర్తి చేసిన విద్యార్థులు ఎంపికయ్యారని డైరెక్టర్ వీర్రాజు తెలిపారు.

సొసైటీలకు త్రిసభ్య కమిటీల నియామకం

ఆత్రేయపురం, జూలై 11(ఆంధ్రజ్యోతి): సొసైటీలకు త్రిసభ్య కమిటీలను నియమిస్తూ సహకార కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని 9 సొసైటీలకు అధ్యక్ష, సభ్యులను నియమించారు.ఆత్రేయపురం సొసైటీ అధ్యక్షుడిగా ముదునూరి రామభద్రరాజు, సభ్యులుగా కాకిలేటి వెంకట్రావు, కట్టా అనురామ్, లొల్ల సొసైటీ అధ్యక్షుడిగా మేడిది సత్తిబాబు, సభ్యులుగా కడలి సుబ్బారావు, అడ్డ గళ్ల వరప్రసాద్, పులిదిండి సొసైటీ ఛైర్మన్‌గా కనుమూరి రామలింగరాజు, సభ్యులుగా అడపా వెంకటసత్యనారాయణ, మండేలా రాణి, రాజవరం సొసైటీ అధ్యక్షుడిగా కొమలి నాగసూర్యనారాయణ, సభ్యులుగా చెల్లి రత్నంరాజు, తూటి సత్యవతి, ర్యాలి సొసైటీ అధ్యక్షుడిగా మెర్ల నాగేశ్వరరావు, సభ్యులుగా అడబాల దుర్గారావు, పసుపులేటి లోవరాజు, ఉచ్చిలి సొసైటీ ఛైర్మన్‌గా తోటకూర సుబ్బరాజు,సభ్యులుగా ఉర్రింకల నాగేశ్వరరావు, బోడపాటి సుబ్బారాయుడు, వద్దిపర్రు సొసైటీ అధ్యక్షుడిగా ఎంవీకే కిషోర్, సభ్యులుగా కాసాని వెంకటరమణ, వీరవల్లి ప్రభాకరరావు, వసంతవాడ సొసైటీ అధ్యక్షుడిగా దండు సీతారామరాజు, సభ్యులుగా కరుటూరి రామ్మోహనరావు, కాయల గంగాచలం, వెలిచేరు సొసైటీ అధ్యక్షుడిగా నాగిరెడ్డి సత్యనారాయణ, సభ్యులుగా దూశిపాళ్ల కామేశ్వరశాస్త్రి, మిద్దే వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. వీరి ప్రమాణ స్వీకారోత్సవానికి కూటమి శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నాయి.

ఆలమూరు ఏఎంసీ ఛైర్‌పర్సన్‌గా వెంకటలక్ష్మి



ఆలమూరు, జూలై 11(ఆంధ్రజ్యోతి): ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా జనసేన నాయకురాలు, మాజీ ఎంపీపీ, మడికి గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకటలక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తూ జీవో విడుదల చేసింది. గౌరవాధ్యక్షుడిగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నియమితులైయ్యారు. వైస్ ఛైర్మన్‌గా ఆలమూరుకు చెందిన టీడీపీ నాయకుడు కేతా రాంబాబును ఎంపిక చేశారు. మరో 13 మందిని కమిటీ సభ్యులుగా నియమించారు. ఏఎంసీ నూతన పాలక వర్గాన్ని పలువురు అభినందించారు.

విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల అందజేత



విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేస్తున్న రెడ్నం సతీష్

ద్రాక్షారామ, జూలై 11(ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం మండలం కాపవరంలో ఉన్నత పాఠశాలకు ఇతర గ్రామాల నుంచి వచ్చే ముగ్గురు విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు శుక్రవారం ఎంపీపీ అంబటి భవానీ చేతుల మీదుగా అందజేశారు. గతంలో ఎంపీటీసీ రెడ్నం సతీష్ ఇచ్చిన హామీ మేరకు వెల్ల, కందుల పాలెం నుంచి వస్తున్న ముగ్గురు విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. గతంలోనూ ముగ్గురికి సతీష్ సైకిళ్లు అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సతీష్ ఉచితంగా సైకిళ్లు పంపిణీయే కాకుండా తాడిపల్లి నుంచి 6వ తరగతి చదువుతున్న పితాని అక్షిత, మాధవరపు శంకరినాగనిత్యల తల్లిదండ్రుల కోరిక మేరకు ఉచితంగా ఆటో ఏర్పా టు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఎం పీటీసీ సతీష్, సర్పంచ్ యనమదల మంగాదేవి, విద్యా కమిటీ ఛైర్మన్ జీవీవీ రామ్‌ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రఘు, హెచ్ఎం ముమ్మిడి సత్యనారాయణ, మత్తి లక్ష్మీమణిమాల పాల్గొన్నారు

విద్యార్థులకు పోటీలు

ఆత్రేయపురం, జూలై 11(ఆంధ్రజ్యోతి): ఆత్రేయపురం మండలం వాడపల్లి జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో వ్యాసపౌర్ణమిని పురస్కరించుకుని ఈ పోటీలు నిర్వహించి 13 మంది గురువులను సత్కరించారు. విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సత్యసాయి సేవా సమితి కన్వీనర్ మన్యం వర్ధనరావు, ఉపసర్పంచ్ టి.బాబురావు, ఎంపీటీసీ రాఘవులు, యేపుగంటి వెంకటేష్, నారాయణరావు, సాధనాల శ్రీను, సత్యసాయి సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు

అన్నదాన ప్రసాదానికి రూ.లక్ష విరాళం

రావులపాలెం, జూలై 11(ఆంధ్రజ్యోతి): రావులపాలెంలోని మునలి రామాలయం ప్రాంగణంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి ఓ దాత ఆర్థిక సాయం అందించారు. ఆలయంలో జరిగిన కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డికి దాత సత్తి అప్పారెడ్డి-మంగాయమ్మ దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.1,01,116 విరాళం అందజేశారు. అనంతరం సాయిబాబాను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కూటమి పాలనలో రాష్ట్రాభివృద్ధి

● సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు



మండపేట: వై.సీతానగరంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట, జూలై11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలనపోయి కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదికాలంలోనే ఎన్నికల ముందు కూటమి పార్టీలు ఇచ్చిన హామీలు 90 శాతం నేరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వం దేనని స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో ఐదేళ్ల వైసీపీలో అరాచక పాలనలో గాడితప్పిన రాష్ట్రంను గాడిలోపెట్టిన ఘనత సీఎం చంద్రబాబుదేనని ఆయన అన్నారు. మండపేట మండలం వై.సీతానగరం, పాలతోడు, వెలగతోడు, మెర్నిపాడు గ్రామాల్లో శుక్రవారం జరిగిన తొలిఅడుగు సుపరిపాలన కార్యక్రమంలో ఆయన స్థానిక కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఏడాదిలో ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు నల్లమిల్లి వీర్రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు కర్రి తాతారావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పెన్మెత్స రమేష్‌రాజు, మాజీ సర్పంచ్ గజ్జరపు రామకృష్ణ, పిల్లా తాతాలు, బొక్కా రామకృష్ణ, మార్కెట్‌కమిటీ ఛైర్మన్ సీహెచ్. రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చిన ఘనత కూటమిదే

కపిలేశ్వరపురం: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని రాష్ట్ర అంచనాలకమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని తాతపూడి, కపిలేశ్వరపురం, అంగర, పడమరఖండ్రిక గ్రామాల్లో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి నాయకులతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పరిపాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఏడాదిపాలనలో సాధించిన విజయాలను వివరించారు. ఆయా గ్రామాల్లో సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను అందజేశారు. గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే వేగుళ్లకు స్వాగతం పలికారు. మహిళలు హారతులిచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమాల్లో మండల టీడీపీ అధ్యక్షుడు బలవరెడ్డి సత్తిబాబు, జిల్లా అధికార ప్రతినిధి పుత్సల శ్రీనివాస్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు జగ్గంశెట్టి సత్యనారాయణ, పర్వతిన మురళీకృష్ణ(చిన్న) సర్పంచ్ సాకా శ్రీనివాస్, కూటమి నాయకులు మేకా శివప్రసాద్, పువ్వల చిట్టిబాబు, నెక్కంటి శ్రీరాంజీ, మేకా ప్రసాద్, కాదా రాంబాబు, గుత్తుల శ్రీనివాస్, కామిని రామారావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు సుపరిపాలనలో తొలి అడుగు

రాయవరం: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారని టీడీపీ మండపేట కార్యాలయ వర్గాలు తెలిపారు. ఉదయం 8:30నుంచి చెల్లూరు, 9:30 గంటలకు కూర్మాపురం, 10:30గంటలకు కురకాళ్లపల్లి, అనంతరం వెంటూరు గ్రామాల్లో ఎమ్మెల్యే సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొని ఏడాది కూటమిపాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలను వివరించడంతో పాటు ప్రజాసమస్యలు అడిగి తెలుసుకుంటారని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: డీఎల్‌డీవో



తడి, పొడి చెత్త సేకరణను పరిశీలిస్తున్న డీఎల్‌డీవో విజయలక్ష్మి

కపిలేశ్వరపురం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రామచంద్రపురం డీఎల్‌డీవో, మండల ప్రత్యేకాధికారి వి.విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం కపిలేశ్వరపురం గ్రామంలో ఇంటింటా తడి, పొడి చెత్త, హానికరమైన చెత్తలను పంచాయతీ సిబ్బంది సేకరించడాన్ని ఆమె ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో మోహన్, కార్యదర్శి కె. శివచక్రవర్తితో కలిసి పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణపై ఆమె సిబ్బందికి పలు సూచనలు చేశారు. పారిశుధ్య ప్రక్రియ ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావాలని కార్యదర్శి శివచక్రవర్తికి సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్‌కు పంచలోహ బలరాముడి విగ్రహం అందజేస్తున్న శిల్పి వాసా శ్రీను

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు బలరాముడి విగ్రహం అందజేత

మండపేట, జూలై11(ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన శిల్పి వాసా శ్రీనివాస్ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మాదవ్‌ను విజయవాడలో శుక్రవారం కలిసి బలరాముడి పంచలోహ విగ్రహ గోల్డ్ కొటెడ్‌తో తయారుచేసి బహూకరించారు. ఇప్పటికే తాను అయోధ్యరామ మందిరంకు అవసరమైన పంచలోహ విగ్రహాలు తయారుచేసి అందించిన విషయంను వాసా ఆయనకు వివరించారు. వాసాను మాదవ్ శాలువాతోసత్కరించారు. మాదవ్‌ను కలిసినవారిలో వాసా పల్లపరాజు, పాలపాటి రవికుమార్ వెలగలేటి గంగాధర్ ఉన్నారు.

'పారిశుధ్య కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలి'



ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న చెల్లూరు పారిశుధ్య కార్మికులు

రాయవరం, జూలై11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెల్లూరు గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న 18 మంది కార్మికులకు మూడునెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పారిశుధ్య కార్మికులకు వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పారిశుధ్య కార్మికులు శుక్రవారం ఎంపీడీవో ఎస్.కీర్తి స్పందనకు వినతిపత్రం అందజేశారు. పారిశుధ్య కార్మికుల సంఘం ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా అధ్యక్షుడు (ఐఎఫ్‌టీయూ) ఆర్.రఘువులు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు జీతాలు ఇప్పించాలని సర్పంచ్ కోరగా కొత్త కార్యదర్శి వచ్చిన తరువాత మాత్రమే జీతాలు ఇస్తామని చెప్పడంతో తగదన్నారు. 10వ తేదీ వరకు జీతాల కోసం ఎదురుచూసి సమస్య పరిష్కారం కాకపోవడంతో పారిశుధ్య కార్మికులు సమ్మెకు దిగుతున్నట్లు ఎంపీడీవోకు తెలిపారు. 14వ తేదీ నాటికి జీతాలు ఇచ్చేలా చర్యలు తీసకుంటామని ఎంపీడీవో హామీ ఇచ్చారని రఘువులు తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గ్రామ పంచాయతీల్లో కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని ఒక్కొక్క పంచాయతీ ఒక్కొక్క రకంగా జీతాలు ఇవ్వడంతో కార్మికుల జీవనశైలి దయనీయంగా మారిందన్నారు. కార్యక్రమంలో సంఘం డివిజన్ కార్యదర్శి పొట్నూరి ఈశ్వరరావు, లంకా రాం బాబు, యేసు రత్నం, తాతపూడి శ్రీను, ఎం.సత్యనారాయణ, ఎం. ప్రసాద్, దాసరి రాజు, సవరపు సత్తిబాబు, రవికుమార్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

'ఉత్తమ సేవలే ఎల్లప్పుడూ గుర్తింపునిస్తాయి'



వెదురుపాకలో బదిలీపై వెళుతున్న ఉద్యోగి నాగబాబును సత్కరిస్తున్న సర్పంచ్ సూర్రెడ్డి

రాయవరం, జూలై 11(ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో చేసిన ఉత్తమసేవలే ఎల్లప్పుడూ గుర్తింపునిస్తాయని వెదురుపాక సర్పంచ్ మల్లిడి సూర్రెడ్డి, టీడీపీ నాయకుడు సత్తి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం వెదురుపాక యూనియన్ బ్యాంక్‌లో సబ్ మేనేజర్‌గా పనిచేసి బదిలీపై వెళ్లిన కె.నాగబాబును యూనియన్ బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మేనేజర్ మహేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 3సంవత్సరాల 11 నెలల పాటు సబ్ మేనేజర్‌గా నాగబాబు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం బదిలీపై అనపర్తి బ్రాంచ్‌కు వెళుతున్న సబ్ మేనేజర్ నాగబాబును పూలమాలలు, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో తాడి బుల్లివెంకటరెడ్డి, వడ్డాది రాంబాబు, బ్యాంక్ సిబ్బంది శ్రీధర్‌రెడ్డి, సబ్ మేనేజర్ ఇంద్రకుమార్, ప్రసాద్, మనోజ్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి కృషి

ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



కొత్తపేట, జూలై 11(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం ఆయన వాడపాలెంలో మాట్లాడుతూ గత సీజన్‌లో అంచనాలకు మించి మూడు రెట్లు ధాన్యం సేకరణ జరిగిందన్నారు. దీంతో చివరిలో కొంత మంది రైతులకు డబ్బులు చెల్లించడంలో జాప్యం జరిగిన మాట వాస్తవేమనని అయితే ఇప్పుడు ప్రభుత్వం జిల్లాలో బాకీ ఉన్న ధాన్యం సొమ్మును విడుదల చేసిందన్నారు. జిల్లాకు సంబంధించి రూ.188.86కోట్లు ఒకే సారి విడుదల చేయడం పట్ల సీఎం చంద్రబాబుకు, వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్ననాయుడుకు ఎమ్మెల్యే బండారు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే సీజన్‌కు ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు.

కళాశాల శిథిల భవనాలపై సమగ్ర నివేదిక



ఆలమూరులో కాలేజీ భవనాలను పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీకర్

ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ భవనాల పరిశీలనలో ఆర్డీవో శ్రీకర్

ఆలమూరు, జూలై 11(ఆంధ్రజ్యోతి): దాదాపు వందేళ్ల క్రితం నిర్మించిన భవనాల్లోనే ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కాలేజి తరగతులు నిర్వహించడంపై సమగ్ర నివేదిక జిల్లా కలెక్టర్‌తోపాటు ఉన్నతాధికారులను వివరించనున్నట్లు కొత్తపేట ఆర్డీవో శ్రీకర్ తెలిపారు. ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కాలేజి శిథిల భవనాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. శిథిల భవనాల్లో చదువుకోవడానికి నిరాకరించి పలువురు విద్యార్థులు వెనుదిరిగి వెళ్లిపోతున్న విషయాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతోపాటు పలువురు ఉన్నతాధికారులకు కాలేజీ అభివృద్ధి కమిటీ, పలు విద్యాసంఘాల నాయకులు ఫిర్యాదులు చేశారు. ఈ నేపథ్యంలో ఆర్డీవో శ్రీకర్ జూనియర్ కాలేజి భవనాలను పరిశీలించారు.భవనాలను పూర్తిస్థాయిలో పరిశీలించామని వాటిపై పూర్తి నివేదిక తయారు చేసి అందిస్తామని అయితే ప్రస్తుతం భవనాలను తొలగించడం వల్ల విద్యార్థులకు తరగతి లేకపోవడం వంటి విషయాలను దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకోనున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంట తహశీల్దార్ కేజే ప్రకాష్‌బాబు, ఎంపీడీవో ఎ.రాజు, ప్రిన్సిపాల్ నల్లమిల్లి సురేష్ రెడ్డి, కాలేజి అభివృద్ధి కమిటీ కార్యదర్శి గారపాటి త్రిమూర్తులు తదితరులు ఉన్నారు.

కొత్తపేట కౌశిక డ్రైన్‌లో పూడిక తీత

కొత్తపేట, జూలై 11(ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు కొత్తపేట కౌశిక డ్రైన్ పూడికతీత పనులు ప్రారంభయ్యాయి. ఈ డ్రైన్ పూర్తిగా వ్యర్థాలతో నిండిపోయి దుర్వాసన రావడమే కాకుండా ఆక్రమణలతో బక్కచిక్కిపోయింది. రైతులకు ముంపు నీరెళ్లే మార్గం లేక ఇబ్బందులు ఏర్పడ్డాయి. గత ప్రభుత్వంలో ఈ డ్రైన్ పూడికతీత చేపట్టకపోవడంతో ముంపునీరు దిగే మార్గం లేక అడవిని తలపించేలా పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. ఇప్పుడు వర్షాకాలం సీజన్ కావడంతో రైతుల అభ్యంతరాల మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధులతో పూడికతీత పనులు ప్రారంభించారు. ఈ పనులను ఆర్డీవో పి.శ్రీకర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. అలాగే డ్రైన్‌పై ఉన్న ఆక్రమణలను గుర్తించి జాబితా తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు చేపడతామన్నారు.కార్యక్రమం లో తహశీల్దారు వై.రాంబాబు, ఎంపీడీవో నరేష్‌కుమార్, డ్రైన్స్ ఏఈ జేఎల్ నాగరాజు, ఆర్ఐ రవిశంకర్, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సిబ్బందికి ప్రశంసాపత్రాలు

రావులపాలెం, జూలై 11(ఆంధ్రజ్యోతి): రావులపాలెం డిపోలో అధిక ఆదాయం సమకూర్చడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి డిపో మేనేజర్ కుమార్ ప్రశంసాపత్రాలు అందించారు. ఈ సందర్భంగా డిపోలో జరిగిన కార్యక్రమంలో అత్యధిక ఆదాయం తెచ్చిన కె.కోటేశ్వరరావు, పీఆర్ రుక్మిణి, బీఎస్ఆర్ మూర్తి, బి.ప్రకాశరావు,కె.మోహన్, ఎస్.సుబ్బారావులకు, పలువురు మెకానిక్‌లకు ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆషాఢమాసం సందర్భంగా స్థానిక డిపో నుంచి అష్టదేవి దర్శనానికి బస్సులు నడుపుతున్నామని, శుక్రవారం మూడు బస్సులు వెళ్లినట్టు తెలిపారు.

బుద్ధుడితో నా ప్రయాణం పోస్టర్ ఆవిష్కరణ

రామచంద్రపురం(ద్రాక్షారామ), జూలై 11(ఆంధ్రజ్యోతి): బుద్ధుడితో నా ప్రయాణం నేపథ్యంతో ఈనెల 25న అమలాపురం కిమ్స్ ఆసుపత్రి ఆడిటోరియంలో ప్రదర్శించనున్న తెలుగు నాటకం పోస్టర్‌ను శుక్రవారం రామచంద్రపురంలో ఆవిష్కరించారు. మెయిన్‌రోడ్డులో బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద బుద్ధిస్ట్ సొసైటీ రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లి రాంబాబు పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాంబోది కాశి, ములపర్తి సత్యనారాయణ, కొండేపూడి భరత్, కోలా త్రిమూర్తులు, వడ్డి సత్యనారాయణ, న్యాయవాదులు పలివెల సత్యనారాయణ, పీతల బ్రహ్మాజీరావు పాల్గొన్నారు.

యోగాలో డిగ్రీ కళాశాల విద్యార్థిని ప్రతిభ

రావులపాలెం, జూలై 11(ఆంధ్రజ్యోతి): రావులపాలెం డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బీఏ చదువుతున్న కె.తరుణశ్రీ యోగాలో ప్రతిభ కనబరిచినట్టు ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 6న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అమలాపురం స్వామి వివేకానంద యోగాశ్రమం, రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో తరుణశ్రీ పాల్గొని బంగారు పతకం సాధించిందన్నారు. దీంతో విద్యార్థినిని ప్రిన్సిపాల్‌తో పాటు చినబాబు, హరిబాబు, పీడీ యువరాజు తదితరులు అభినందించారు.

ఘనంగా ధనలక్ష్మమ్మ జాతర

ఆలమూరు, జూలై 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని చెముడులంక గ్రామదేవత ధనలక్ష్మమ్మ జాతర, తీర్థం ఘనంగా జరిగాయి. గురువారం రాత్రి బాజాభజంత్రీలు, గరగ నృత్యాలు, బాణసంచా కాల్పుల మధ్య ఈ జాతర కన్నుల పండువగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐ సీహెచ్ విద్యాసాగర్, ఎస్ఐ నరేష్‌ల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లు చేశారు. శుక్రవారం అమ్మవారి తీర్థం జరిగింది. అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

సుస్థిర అభివృద్ధిపై చైతన్యవంతులవ్వాలి

» ప్రపంచ జనాభా దినోత్సవంలో ప్రిన్సిపాల్ రాజు » విద్యార్థులకు పలు రకాల పోటీలు



కొత్తపేటలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కొత్తపేట, జూలై 11(ఆంధ్రజ్యోతి): మారుతున్న కాలాన్ని అనుగుణంగా యువత సుస్థిర అభివృద్ధిపై చైతన్యవంతులుగా మారాల్సిన అవసరం ఉందని వీకేవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కేపీ రాజు పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. జనాభా పెరుగుదల వల్ల ఏర్పడే సమస్యలు, వనరుల కొరత, నిరుద్యోగం, పర్యావరణంపై ప్రభావం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ టి.రమాదేవి, కె.అంకమరావు, కె.సత్యనారాయణ, బి.విజయకుమార్, ఎన్.హేమలత, బి.నాగదీపిక పాల్గొన్నారు.

రామచంద్రపురం(ద్రాక్షారామ): రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో జనాభా పెరుగుదల వల్ల నిరుద్యోగం పెరుగుతుందన్నారు. యువత డిగ్రీతో పాటు నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. అర్థశాస్త్ర అధిపతి బి.రవికుమార్ మాట్లాడుతూ మనదేశంలో యువత అధికంగా ఉన్నారన్నారు. బీఏ విద్యార్థులు నవ్య, భవానీలు జనాభా పెరుగదల వల్ల లాభాలు, నష్టాలను తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మజ, అధ్యాపకులు రమణ, సుదర్శన్, లక్ష్మీ పాల్గొన్నారు.

పంట కాలువపై ఆక్రమణల పరిశీలన



ఆక్రమణలను పరిశీలిస్తున్న ఆర్డీవో అఖిల

ద్రాక్షారామ, జూలై 11(ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామలో సప్తగోదావరి పంటకాలువపై ఆక్రమణలను శుక్రవారం ఆర్డీవో దేవరకొండ అఖిల ఇరిగేషన్ అధికారులతో కలసి పరిశీలించారు. ఆక్రమణల తొలగింపుపై పలు సూచనలు చేశారు. కాగా సుమారు 200 ఫైబడి ఎకరాలకు సాగు నీరందించే కాలువపై వ్యాపారులు ఆక్రమణలు జరిపారు. దీంతో రైతులు సాగు నీరందక ఇబ్బందులు పడుతున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ మృత్యుంజయరావు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.